## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)


# బదర్

(Telugu)వార పత్రిక

Weekly BADAR
Qadian

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 6
సంచిక 43
వార్షిక చందా 575/-రూ॥

www.akhbarbadrqadian.in

**28 అక్టోబర్, 2021 క్రీ, శ.** **28 ఇఖా, 1400 హి, శ.**

**21 రబీఉల్ అవ్వల్ 1443 హి, ఖ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنَّمَا يُرِيْدُ الشَّيْطٰنُ اَنْ يُّوْقِعَ بَيْنَكُمُ
الْعَدَاوَةَ وَالْبَغْضَآءَ فِي الْخَمْرِ
وَالْمَيْسِرِ وَيَصُدَّكُمْ عَنْ ذِكْرِ اللّٰهِ
وَعَنِ الصَّلٰوةِ ۚ فَهَلْ اَنْتُمْ مُّنْتَهُوْنَ

అనువాదం: మధ్యపానము, జూదము ద్వారా మీ మధ్య శత్రుత్వము ఈర్షా ద్వేశములు పుట్టించి మిమ్ములను అల్లాహ్ స్తోత్రము, మరియు నమాజ్‌ల నుండి అడ్డుకోవాలనేది షైతాన్ అభిమతము. మరి మీరు ఆగుదురా?.
(మా ఇదాహ్: 92)

మానవుడు అబద్ధమును వీడనంత వరకు అతడు పవిత్రుడు కాలేడు. చెడు స్వభావం గల ప్రాపంచీకులు అబద్ధము ఆడనిదే జీవితం కొనసాగదని వాదిస్తుంటారు. ఇదొక వ్యర్థమైన వాదన. తమకు అట్టి శక్తి సామర్థ్యములను అనుగ్రహించినందుకు కృతజ్ఞలతో దేవుని ముందు మోకరిల్లాలి.

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

**అబద్దమును వీడనంత వరకు ఏ మానవుడు పవిత్రుడు కాలేడు:-**

వాస్తవమేమనగా, మానవుడు అబద్ధమును వీడనంత వరకు అతడు పవిత్రుడు కాలేడు. చెడు స్వభావం గల ప్రాపంచీకులు అబద్ధము ఆడనిదే జీవితం కొనసాగదని వాదిస్తుంటారు. ఇదొక వ్యర్థమైన వాదన. ఒకవేళ నిజంతో జీవితం కొనసాగినచో అబద్ధముతో జీవితం ఏ మాత్రం కొనసాగదు. విచారకరమైన విషయ మేమనగా ఈ దుష్టులు దేవునికి తగిన విలువనివ్వడం లేదు. దేవుని అనుగ్రహం లేనిదే జీవితం కొనసాగదనే విషయాన్ని వారు గ్రహించలేకపోవుచున్నారు. అబద్ధమనే చెడు అలవాటునే వారు తమ ఆరాధ్యదైవముగా, పరిష్కార మార్గముగా భావించుకుంటున్నారు. ఈ కారణం చేతనే అల్లాహ్ తాలా అబద్ధమును విగ్రహారాధనతో సమానంగా పోల్చుతూ దానిని గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో తెల్పినాడు. నిశ్చయముగా మీరు తెలుసుకోవలసిన విషయమేమనగా, దేవుని అనుగ్రహం లేనిదే మనం ఒక్క అడుగు వేయలేము, ఒక్క శ్వాసను తీసుకోలేము. మన శరీరంలో ఎన్నో శక్తులు ఉన్నాయి. కాని దైవానుగ్రహం లేకుండా మనం మన శక్తుల నుండి ఏ ప్రయోజనాన్ని పొందగలము?. ఏమి పొందలేము.

దేవునిపై నమ్మకాన్ని కల్గియుండడం అనగా:-

ఎవరైతే తమ శక్తి సామర్థ్యాలపై నమ్మకాన్ని కల్గియుండి, దేవున్ని వదిలి వేస్తారో వారి అంతం అంత మంచిగా ఉండదు. అలా అని కాళ్ళు చేతులను విరగొట్టుకొని కూర్చుండిపోవడం కూడ దైవభక్తి అనిపించుకోదు. దేవుడు కల్పించిన సౌకర్యాలతో శక్తి మేరకు కృషి చేయాలి. దేవుడు అనుగ్రహించిన సామార్థ్యములను పూర్తి స్థాయిలో వెచ్చించాలి. అప్పుడే దేవుడికి విలువనిచ్చినట్లు అవుతుంది. తమ శక్తి సామార్థ్యాలను వెచ్చించకుండా కేవలం నోటితో మేము దేవునిపై నమ్మకాన్ని పెంచుకున్నాము అని వాదించేవారు అబద్ధీకులు. ఇలాంటి వారే దేవునికి విలువనివ్వరు. పైగా దేవున్ని పరీక్షిస్తుంటారు. అతడు అనుగ్రహించిన శక్తి, సామార్థ్యములను వ్యర్థమైనవిగా భావిస్తుంటారు. ఇలా కూడ వారు దేవుని విషయంలో అవహేళన, అల్లరి చేష్టలు చేస్తుంటారు. ఇయ్యాక నఅబుదు యొక్క భావం నుండి దూరమైపోతారు, అందుకు అనుగుణముగా నడుచుకోరు. కేవలం ఇయ్యాక నస్తయీన్ భావం వెలువడాలని మాత్రమే కోరుకుంటారు. ఇది భావ్యం కాదు. సాధ్యమైనంత వరకు తమ సామర్థ్యములను, సాధనాలను ఉపయోగించుకోవాలి. అంతేగాని ఆ సాధనాలనే తమ ఆరాధ్య దైవాలుగా, పరిష్కార మార్గాలుగా భావించుకోకూడదు. వాటితో పనులు తీసుకుంటూ దేవున్ని స్మరించుకుంటూ ఉండాలి. తమకు అట్టి శక్తి సామర్థ్యములను అనుగ్రహించినందుకు కృతజ్ఞలతో దేవుని ముందు మోకరిల్లాలి. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 333, ప్రచురణ 2018 ఖాదియాన్).

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

**యాచించడం మంచిలక్షణం కాదు :-**

(1476) హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఒకటి రెండు అన్నం ముద్దల కోసం ఒక్కొక్క ఇంటికి తిరిగేవాడు నిజమైన పేదవాడు కాడు. అవసరం ఉన్నకూడ ఇతరులను అడగడానికి సిగ్గుపడుతూ, ప్రజలను అడుగకుండా వారి నుండి దూరముగా ఉండేవాడు నిజమైన పేదవాడు .

(1477) హజ్రత్ ముఆవియా రజియల్లాహ్ తాలా అన్హు హజ్రత్ ముఘీరహ్ బిన్ షుఅబ రజికు " మీరు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి విన్నటు వంటి ఒక హదీస్‌ను తప్పకుండా నాకు వ్రాసి పంపగలరు " అని ఒక లేఖ వ్రాసారు. అందుకు హజ్రత్ ముఘీరహ్ రజి ఇలా వ్రాసి పంపారు. నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా ఇలా విన్నాను. అల్లావ్ తాలా మూడు విషయాలను అయిష్టపడుతాడు. ఒకటి అనవసర విషయాలను గూర్చి మాట్లాడుకోవడం, రెండవది ధనాన్ని విచ్చల విడిగా ఖర్చు చేయడం, మూడవది పదే పదే ఇతరులను యాచించడం.

(సహి బుఖారి, సంపుటి 3, కితాబు జ్జకాత్ ప్రచురణ 2008 ఖాదియాన్)

**నిజమైన ప్రతిఫల దినము మృతి చెందిన తరువాతనే వచ్చును. అల్లాహ్ తాలా యొక్క విజ్ఞత, సర్వజ్ఞాన లక్షణాలు ఈ ప్రపంచాన్నే నిజమైన ప్రతిఫల దినముగా ప్రకటించలేదు.**

(గత సంచిక తరువాత)

అందుకే అల్లాహ్ తాలా బలవంతము చేయలేదు. దాని ఫలితముగా అర్హులైన వజ్ర స్వభావ వ్యక్తులు, పనికి మాలిన వ్యక్తులు, అసలు అర్హతయే లేని వ్యక్తులు ఎవరనే విషయం ప్రపంచానికి తెలిసిపోయింది. ఆ ఫలిత ప్రభావం వలనే ఈ ప్రపంచ జనులు హజ్రత్ అబూబకర్, ఉమర్ మరియు ఉస్మాన్ మరియు అలీ రిజ్వానుల్లాహి అజ్మయీన్‌ల నుండి తమ తమ సమయాలలో ప్రయోజనాన్ని పొందారు. ఒకవేళ అందరు ఒకే రోజు ఇస్లాంను స్వీకరించి ముసల్మాను లైనచో మొదటి నుండి నాయకత్వం వహిస్తున్నందున బహుశా ప్రజలు అబూబకర్‌కు బదులుగా అబూ జహల్‌ను తమ నాయకులుగా ఎన్నుకునేవారు. ఆపై హజ్రత్ అబూబకర్ రజి నుండి గాని లేదా అబూబకర్ వలె ప్రారంభ కాలంలో విశ్వసించిన అనుచరుల నుండి లభించునట్టి ప్రయోజనాలను ప్రజలు సరైన విధముగా పొందలేక పోయేవారు. మరల అల్లాహ్ తాలా అలీమ్ (సర్వజ్ఞానుడు) అని తెల్పుచూ నిజానికి ఈ విజ్ఞతతో కూడిన చర్య వలన కొంత మేరకు ఆలస్యమైనప్పటికి మీరు ఈ విషయంలో నిరాశ చెందకూడదని తెల్పినాడు. ఎందుకనగా సర్వజ్ఞుడైన అల్లాహ్ మీకు తెల్పు విషయమేమనగా రాబోవు రోజులలో ఈ అరబ్ ప్రపంచ మంతయు ఈ ధర్మము యొక్క సిద్ధాంతాలకు అనుగుణముగానే జీవనాన్ని కొనసాగిస్తారు (అనగా ఇస్లాంను స్వీకరిస్తారు). పరలోక జీవితమును గూర్చి మరల ఇలా తెలిపాడు. ఒకరోజు తప్పకుండా ముందు, తరువాత గతించిన వారు అందరు దేవుని సన్నిధిలో ఏకం చేయబడుతారు. ఆపై వారు చేసిన ప్రతి పనికి ప్రతిఫలమును పొందుతారు. కావున ప్రారంభ కాలంలో ముసల్మానులకు లభించునట్టి బాధలు, ఇబ్బంధులను గూర్చి పట్టించుకోకూడదు. అంతేగాకా షైతాన్ మరియు కరుణామయుడి యుద్ధంలో విజయం లభించుటకు ముందే అమరులైన ముసల్మానులను ప్రతిఫల రహితులని భావించకూడదు. ఎందుకనగా నిజమైన ప్రతిఫల దినము మృతి చెందిన తరువాతనే వచ్చును. అల్లాహ్ తాలా యొక్క విజ్ఞత, సర్వజ్ఞాన లక్షణాలు ఈ ప్రపంచాన్నే నిజమైన ప్రతిఫల దినముగా ప్రకటించలేదు.

(తఫ్సీరే కబీర్ సంపుటి 4, పుట 50, ప్రచురణ ఖాదియాన్ 2010).


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

(12వ పేజీ తరువాత)

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు: మొదటి విషయమేమనగా అల్లాహ్ తాలా న్యాయబద్ధముగా నడుచుకొమ్మని ఆదేశించాడు. కావున కేవలం సమాజ పరమైన వ్యవహారాలను చక్కదిద్దడం, దేవుని దాసుల హక్కులను చెల్లించడమే న్యాయబద్ధత అనబడదు. అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణముగా నడుచుకోవడం కూడ, వాటిని నెరవేర్చడం కూడ న్యాయబద్ధత అనబడుతుంది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు: మానవ హక్కులను చెల్లించడం కూడ న్యాయబద్ధతే అవుతుంది. అనగా ఉదా॥ భార్యల హక్కులను చెల్లించమని భర్తను ఆదేశించడమైనది. వారి అవసరాలను తీర్చమని తెల్పడమైనది. వారితో సున్నితముగా, మర్యాదగా వ్యవహరించుమని సూచించడమైనది. వారి బంధుమిత్రుల మంచి చెడులు చూసుకొనుము. భార్య యొక్క తల్లిదండ్రులను, అక్క చెల్లలను, అన్నదమ్ములను గౌరవించుము. భార్యల సంపధపై, వారి సంపాధనలపై ఆశపడకుము. పిల్లల హక్కులను కూడ నెరవేర్చుము. వారికి మంచి విద్యాబుద్ధులను నేర్పించుము. వారికి ధార్మిక ప్రాధాన్యత అర్థమవడం కోసం, ధర్మమునకు కట్టుబడి ఉండడం కోసం మీ నడవడికను ఆదర్శవంతముగా ఉండునట్లు చూసుకోండి అని ఆదేశించడం జరిగింది. సాధారణముగా బాలురు 13 నుండి 14 సంవత్సరాల వయస్సుకు చేరుకున్న తరువాత, వారి తల్లిదండ్రులు ధర్మాన్ని గౌరవిస్తున్నారా? లేదా? వారు ప్రార్థనలు చేస్తున్నారా? లేదా? నమాజ్‌లను క్రమం తప్పకుండా చదువుచున్నారా? లేదా? క్రమం తప్పకుండా పవిత్ర ఖుర్‌ఆన్ పారయణం చేస్తున్నారా? లేదా? అని చూసిన తరువాతనే తమ ధర్మాన్ని గౌరవిస్తుంటారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు: అదే విధముగా ప్రతి మహిళ, ప్రతి భార్య కూడ తమపై ఉన్న బాధ్యతలను తప్పకుండా చెల్లించవలెను. మహిళ మొదట బాధ్యత కుటుంబ వ్యవహారాలను చక్కబెట్టడం. దానిని నెరవేర్చాలి. తమ బాధ్యతలను అర్థం చేసుకోవాలి. భర్తను గౌరవించడంతో పాటు భర్త బంధువు మిత్రులను కూడ సరిగా చూసుకోవాలి. వారిని గౌరవించాలి. పిల్లల క్రమశిక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధను చూపించాలి. నేటి సమాజంలో పిల్లల క్రమశిక్షణ విషయంలో తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా వ్యవహరించాలి. శ్రద్ధను చూపాలి. ధార్మిక విద్యా బుద్ధులు నేర్పించడంలో తల్లి దండ్రులు ఇరువురు కృషి చేయాలి. పిల్లలకు మీరు అహ్మదియ్య ముస్లింలు అనే విషయాన్ని వారి మనస్సులో నాటుటకు ప్రయత్నించాలి. ఇందుకు గాను ముందుగా స్వయముగా తల్లిదండ్రులు కూడ అహ్మదియ్య ముసల్మానులుగా నిరూపించుకోవాలి. వారి బాధ్యతలు ఏమిటి? అనే విషయాన్ని వారికి గుర్తు చేస్తుండాలి. ముందుగా తల్లిదండ్రులు తమ తమ బాధ్యతలను అర్థం చేసుకోవాలి. వారికి ఇతర పిల్లలకు ఉన్న వ్యత్యాసం ఏమిటి? అనే విషయాన్ని వారికి తెలియజేయాలి. పిల్లలకు ఈ విధముగా విద్యా బుద్ధులు నేర్పించినప్పుడే వారు ధర్మముతో ముడిబడి ఉంటారు.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా తెలిపారు: సమాజంతో కూడ సంబంధాలు ఉంటాయి. కావున ఇక్కడ తమను తాము విశ్వాసులము అని పరిచయం చేసుకునే, పరిగణించుకునే పురుషులు, స్త్రీలు ప్రతి ఒక్కరు ఇతరుల హక్కులను చెల్లించుటకు ప్రయత్నించాలి. వ్యాపార పరమైన సంబంధాలే కావచ్చును లేదా మరే విధమైన సంబంధాలే కావచ్చును. వాటి అన్నింటిలో న్యాయబద్ధముగా, నిష్పక్షపాతముగా వ్యవహరించినప్పుడు వాటి హక్కులను చెల్లించినట్లు అవుతుంది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు: ఈ మస్జిద్ నిర్మించడం వలన అక్కడి అహ్మదీయుల బాధ్యత ఇంకా పెరిగిపోయింది. ఆ బాధ్యతలు ఏమిటనగా, ఇక్కడి అహ్మదీయులు ఈ మస్జిద్‌ను ఎల్లప్పుడు నిండుగా ఉండేలా చూసుకోవాలి. దేవుని దృష్టిలో మస్జిద్‌ల అందం ఏదైతే ఉన్నదో ఆ అందాన్ని కల్పించుటకు ప్రయత్నించాలి. ఇది కూడ ఇక్కడ అహ్మదీయుల బాధ్యతయే. ఒకరు మరొకరి హక్కులను చెల్లించుకోవాలి. ఈ ప్రాంతంలో స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను వ్యాపింపజేయుటకు ప్రయత్నించాలి. ఈ హక్కులను, బాధ్యతలను నెరవేర్చినచో నిశ్చయముగా మీరు ఈ మస్జిద్ నిర్మాణం కోసం చేసిన ఆర్థిక త్యాగాలు, సమయ త్యాగాలు అన్నియు స్వీకరించబడుతాయి. అల్లాహ్ తాలా మీ త్యాగాలను స్వీకరించునుగాకా!. అల్లాహ్ ప్రేమతో చూపిన చూపు కూడ మీరు కూడ తిలకించుభాగ్యమును పొందుదురు గాకా!.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు: ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, నమాపొల్లలో చేసే పనులంటే అల్లాహ్ తాలాకు చాలా ఇష్టం. ప్రపంచాన్ని సంపాధించు కోకూడదని దేవుడు తెలుపడంలేదు. కాని ఒక విశ్వాసి తన బాధ్యతను నెరవేర్చుటకు ముందు ప్రాధాన్యతనివ్వాలి. ఇందుకోసం ప్రత్యేక శ్రద్ధను చూపాలి. ఈ క్రమంలోకూడ న్యాయబద్ధతను పాటించాలి. ఒకవేళ ప్రపంచ కార్యక్రమాలలో లీనమైపోవడం వలన దైవంను స్మరించుకోలేక, నమాజ్‌లను చదవలేక పోవుచున్నచో ఈ వ్యవహారం మానవున్ని దైవానుగ్రహాల నుండి దూరం చేయుటకు కారణమగును. అల్లాహ్ తాలా మనలో ప్రతి ఒక్కరిని దేవుని నుండి దూరం చేయు అన్ని పనుల నుండి కాపాడుగాకా!.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు: ఇది అల్లాహ్ తాలా ఉపకారం. జమాఅత్ సభ్యులలో అధికులు తమ తమ బాధ్యతలను అర్థం చేసుకోగలరు. నేను ముందుగా తెల్పినట్లుగా ఇతరుల కంటే ఎక్కువగా ఆర్థిక త్యాగాలు చేయుటకు సిద్ధముగా ఉంటారు. ఆర్థిక త్యాగస్ఫూర్తిని బాగుగా అర్థం చేసుకుంటారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా మరల ఇలా తెలిపారు: మీరు నిర్మించినటు వంటి ఈ మస్జిద్ నేను ముందుగా తెల్పినట్లుగా చాలా అందముగా ఉన్నది. బయట మినారహ్ కూడ ఉన్నది. గోపురం ఉన్నది. ఇవన్నియు కలసి ఇంకా అందముగా ఉన్నాయి. మస్జిద్ యొక్క లోపలి భాగం కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన చాలా విశాలముగా ఉన్నది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు: మీ సంఖ్య పెరగాలని నేను దుఆ చేస్తున్నాను. ఇక్కడి స్థానిక ప్రజలతోనే ఈ మస్జిద్ నిండాలి. ఈ మస్జిద్ చిన్నదిగా కూడ మారాలి. పాకిస్తాన్ నుండి వచ్చే అహ్మదీయులతో గాకుండా స్థానిక అహ్మదీయుల ద్వారా ఈ మస్జిద్ నిండుగా ఉన్నప్పుడే, నమాజ్ సల్పువారి సంఖ్య పెరిగినప్పుడే మనకు నిజమైన సంతోషం కల్గుతుంది. కాని మన ఈ ఆకాంక్ష మరియు బాధ్యత ప్రచారం చేయకుండా పూర్తి కాజాలదు. కావున ప్రచారం కోసం ప్రయత్నం, అందుకోసం దుఆలు అధికముగా చేయవలెను. ప్రయత్నాలను కూడ ముమ్మరం చేయాలి. దుఆల వైపు కూడ శ్రద్ధను కనబర్చాలి. ఈ మస్జిద్‌ను అల్లాహ్ తాలా నమాజ్ సల్పువారితో నింపును గాకా!. ఆపై ఇంకా మస్జిద్‌లను నిర్మించు భాగ్యమును కల్గించుగాకా!. ఈ మస్జిద్ ఈ ప్రాంతంలో చివరిది గాకుండా మొదటిదిగానే ఉండాలి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఇలా తెలిపారు: మస్జిద్‌ల ద్వారా ఇస్లాంను గూర్చిన పరిచయం ఏర్పడుతుంది. ప్రజలకు ఇస్లాం వైపు ఆసక్తి పెరుగుతుంది. అల్లాహ్ తాలా ఇక్కడి స్థానిక ప్రజలలో ఈ ఆసక్తిని అతి త్వరగా పెంచునుగాకా!. అల్లాహ్ తాలా తప్పకుండా పెంచుననే నమ్మకం గలదు. ప్రపంచంలో మన మస్జిద్‌లు ఎక్కడ నిర్మించిన కూడ అక్కడ ఇస్లాం యొక్క పరిచయం ఎన్నో రెట్లు అధికముగా ఏర్పడుతుంది. కావున ఈ కోణంలో కూడ నేను పదే పదే ఇంతకు ముందుకూడ తెలిపాను. మీరు మీ బాధ్యతలను గుర్తించుకోండి, ప్రపంచానికి ఇస్లాంను పరిచయం చేయడం వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చండి. ఫలితముగా ఇరుగు పొరుగు వారి దృష్టి మీ వైపు మళ్ళుతుంది. చాలా నిఘాడతతో చూస్తారు. మీరు పాకిస్తాన్ నుండి ఇక్కడి రావడానికి గల కారణం అక్కడ స్వతంత్రముగా మస్జిద్‌లో నమాజ్ చేయలేక పోవుచున్నారు. స్వతంత్రముగా తమను తాము ముసల్మానులుగా పరిచయం చేసుకోలేక పోవుచున్నారు. అహ్మదియ్య ముసల్మానులుగా బహిర్గతం చేసుకోలేక పోవుచున్నారు.

జుమా చివరిలో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు పాకిస్తాన్‌లో జమాఅత్ పట్ల చూపించే వ్యతిరేకత, అహ్మదీయులపై మోపుతున్న వ్యాజ్యాలను గూర్చి తెలియజేశారు. ఆపై ఇలా అన్నారు. ఆ పరిస్థితులను మర్చిపోకండి. వాటిని గుర్తుంచుకోండి, మస్జిద్‌ల హక్కులను చెల్లించుటకు ప్రయత్నించండి. అల్లాహ్‌తాలా అందరికి ఈ భాగ్యమును కల్పించుగాకా! ఆమీన్.

హుజూర్ అన్వర్ గారి జుమా ప్రసంగం మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగింది.

(మిగితా నివేధిక తదుపరి సంచికలో)

బదర్ వార పత్రిక ఉర్దూ, జనవరి 30, 2014 సౌజన్యంతో .

# జుమా ప్రసంగము

హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హు కాలానికి చెందిన ప్రస్తావన కొనసాగుచున్నది. ఈ క్రమంలోనే హిజ్రి 15వ సంవత్సరంలో లభించిన బైతుల్ ముఖద్దస్ విజయాన్ని గూర్చి నేడు ప్రస్తావించబడుతుంది. హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి నాయకత్వంలో ఇస్లామీయ సైన్యం బైతుల్ ముఖద్దస్‌ను ముట్టడి చేశారు. ఆ తరువాత హజ్రత్ అబూ ఉబైదహ్ రజి సైన్యం కూడ వారితో కలిసిపోయింది. క్రైస్తవులు కోటలో బంధిలుగా ఉండడాన్ని తట్టుకోలేక ఒప్పందం కుదుర్చుకోవడానికి సుముఖతను చూపారు.

హజ్రత్ ఉమర్ రజి సిరియా వైపు ప్రయాణించడానికి గల కారమేమనగా, హజ్రత్ అబూ ఉబైదహ్ రజి బైతుల్ ముఖద్దస్‌కు చేరుకున్న విషయం తెలియగానే అక్కడి ప్రజలు సిరియా మరియు ఇతర నగరాలతో చేసుకున్నట్లుగా ఒప్పందం చేసుకోవడానికి సుముఖతను చూపారు. పైగా అక్కడి ప్రజలు ముసల్మానులకు నాయకత్వం వహిస్తున్నటు వంటి హజ్రత్ ఉమర్ రజియే ఈ ఒప్పందంలో పాల్గొనాలని తమ ఆకాంక్షను వెల్లడించారు. ఈ విషయాలన్నింటిని హజ్రత్ అబూ ఉబైదహ్ రజి హజ్రత్ ఉమర్ రజికు తెలియపర్చగా, హజ్రత్ ఉమర్ రజి బైతుల్ ముఖద్దస్ కోసం బయలుదేరినారు.

ఈ ఒప్పందంను గూర్చి రమ్లా ప్రాంతానికి చెందిన ప్రజలు తెలియగానే వారు కూడ అమీరుల్ మోమినీన్‌తో ఇలాంటి ఒప్పందాన్ని చేసుకోవడానికి ఆత్రుతను చూపించారు. అదే విధముగా ఫలస్తీనీయులు ఎదురుచూడసాగారు. లద్దా ప్రాంత ప్రజలకు హజ్రత్ ఉమర్ రజికు ఒక లేఖను వ్రాసారు. వారు రజి ఆ లేఖలో లద్దా నగరానికి చుట్టు ప్రక్కల ఉన్న నగారాలను గూర్చి ప్రస్తవన కూడ చేశారు. ఆయా ప్రాంతాల వారు తరువాత కాలంలో ముసల్మానుల పాలనను అంగీకరించారు.

హజ్రత్ ఉమర్ రజి ఆదేశానుసారం హజ్రత్ బిలాల్ రజి అజాన్ ఇచ్చారు. అనుచరులందరికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలం గుర్తుకువచ్చింది. ఫలితముగా వారు ఎంతగా ఏడ్చినారనగా, చివరికి వారు దు:ఖముతో తల్లడిల్లిపోయారు. హజ్రత్ ఉమర్ రజి కూడ ఎక్కువగా ఏడవడం వలన గొంతు బొంగుర బోయింది. చాలా రోజుల వరకు సరిగా మాట్లాడలేక పోయారు.

ఇప్పుడు నేను కొందరు మృతులను గూర్చి ప్రస్తావించెదను. వారిలో మొదటి ప్రస్తావన గౌ॥ చౌద్రీ సయీద్ అహ్మద్ లఖన్ గారిది. వీరు రిటైర్డ్ స్టేషన్ మాస్టర్. ప్రస్తుతం కెనడాలో నివాసం ఉంటున్నారు. 86 సంవత్సరాల వయస్సులో వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ (క్రీ.శ 24 సెప్టెంబర్ 2021, ( 24 తబూఖ్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హు కాలానికి చెందిన ప్రస్తావన కొనసాగుచున్నది. ఈ క్రమంలోనే హిజ్రి 15వ సంవత్సరంలో లభించిన బైతుల్ ముఖద్దస్ విజయాన్ని గూర్చి నేడు ప్రస్తావించబడుతుంది. హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి నాయకత్వంలో ఇస్లామీయ సైన్యం బైతుల్ ముఖద్దస్‌ను ముట్టడి చేశారు. ఆ తరువాత హజ్రత్ అబూ ఉబైదహ్ రజి సైన్యం కూడ వారితో కలిసిపోయింది. క్రైస్తవులు కోటలో బంధిలుగా ఉండడాన్ని తట్టుకోలేక ఒప్పందం కుదుర్చుకోవడానికి సుముఖతను చూపారు. కాని హజ్రత్ ఉమర్ రజియే స్వయముగా ఒప్పందానికి రావాలని ఒక షరతును విధించారు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి హజ్రత్ ఉమర్ రజికు ఈ విషయాన్ని గూర్చి తెలియజేశారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి అనుచరులతో సలహాలు సంప్రదింపులు జరుపగా, హజ్రత్ అలీ రజి వెళ్ళవచ్చునని సలహా ఇచ్చారు. కావున హజ్రత్ ఉమర్ రజి వారి సలహాను గౌరవిస్తూ, హజ్రత్ అలీరజినే మదీనాకు అమీర్‌గా నియమించిన తరువాత వారు రజి బైతుల్ ముఖద్దస్‌కు బయలు దేరినారు. మరొక కథనములో హజ్రత్ ఉస్మాన్ రజిను అమీర్‌గా నియమించినట్లు గలదు. హజ్రత్ ఉమర్ రజి చేస్తున్న ఈ ప్రయాణం ఒక సాధారణ ప్రయాణం కాదు. శత్రువుల గుండెలలో ఇస్లాం యొక్క గౌరవాన్ని ,భయాన్ని స్థిరపర్చడమే ఈ ప్రయాణ ఉద్దేశం. మరల కథనములో ఈ విధముగా గలదు. వారు రజి ఒక ప్రాపంచిక చక్రవర్తి వలే అంగరంగ వైభవముగా, ఆఢంభరముగా, అట్టహాసంగా కాకుండా ఎంతో సాధారణముగా, తోడుగా గుడారాలు కూడ లేకుండా బయలు దేరినారు. హజ్రత్ ఉమర్ రజి ఒక గుర్రంపై స్వారి చేస్తుండగా, ముహాజిర్లు మరియు అన్సారులలో కొందరు మిత్రులు మాత్రమే తోడుగా ఉన్నారు. మరొక కథనములో హజ్రత్ ఉమర్ రజితో పాటు కేవలం ఒక సేవకుడు, అది కూడ వంటలు వండడం కోసం, ఒక కర్రతో చేసిన పళ్ళెము,ను తీసుకొని ఒక ఒంటెపై బయలుదేరినాడు. అయినా కూడ హజ్రత్ ఉమర్ రజి మదీనా నుండి బైతుల్ ముఖద్దస్‌కు వెళ్ళుచున్నారని తెలిసిన మార్గ మధ్యపు నగర ప్రజలందరు భయంతో వణికి పోయేవారు. (తారీఖే ఇబ్నే ఖల్దూన్, అనువాదం సంపుటి 3, భాగం 1, పుట 207, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి 2009)

ఈ ప్రయాణంను గూర్చి చాలా సంక్షిప్తముగా మాత్రమే పేర్కొనడం జరిగింది. క్లుప్తముగా ఎక్కడ పేర్కొనబడలేదు. మొత్తానికి ఏలాయా అనే నగరంలో ఈ బైతుల్ ముఖద్దస్ ఉన్నది. ఈ నగరాన్ని ఎవరు ముట్టడి చేశారు? హజ్రత్ ఉమర్ రజిను ఎవరు ఆహ్వానించారు? అనే విషయాలను తబ్రీ తన గ్రంథములో ఈవిధముగా పొందుపర్చినాడు. హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి సహాయక సైన్యం కావాలని హజ్రత్ ఉమర్ రజితో లేఖలో విన్నవించుకున్నారు. హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి ఈ లేఖను హజ్రత్ ఉమర్ రజికు పంపుచూ ఒక సలహాను కూడ ఇచ్చారు. ఆ సలహా ఈ విధముగా గలదు. చాలా భీకరముగా యుద్ధం చేయవలసిన పరిస్థితులు నాకు ఎదురవుచున్నాయి. ఇంకా చాలా నగరాలతో యుద్ధం చేయవలసి ఉన్నది. మీ అభిప్రాయాన్ని కోరుచున్నాను. హజ్రత్ ఉమర్ రజి వద్దకు హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి లేఖ చేరగానే, అక్కడి పరిస్థితులన్నింటిని తెలుసుకున్నాకే వారు ఈ లేఖను వ్రాసారని అర్థం చేసుకున్నారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి తాను బైతుల్ ముఖద్దస్‌కు వెళ్ళాలని నిర్ణయించుకున్న విషయాన్ని గూర్చి అనుచరులకు తెలిపారు. ఆపై ప్రయాణాన్ని ప్రారంభించారు. (తారీఖే తబ్రీ సంపుటి 2, భాగం 2, పుట 804, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి 2004).

తబ్రీలో ఈ విషయం కూడ లిఖించబడి యున్నది. హజ్రత్ ఉమర్ రజి సిరియా వైపు ప్రయాణించడానికి గల కారమేమనగా, హజ్రత్ అబూ ఉబైదహ్ రజి బైతుల్ ముఖద్దస్‌కు చేరుకున్న విషయం తెలియగానే అక్కడి ప్రజలు సిరియా మరియు ఇతర నగరాలతో చేసుకున్నట్లుగా ఒప్పందం చేసుకోవడానికి సుముఖతను చూపారు. పైగా అక్కడి ప్రజలు ముసల్మానులకు నాయకత్వం వహిస్తున్నటు వంటి హజ్రత్ ఉమర్ రజియే ఈ ఒప్పందంలో పాల్గొనాలని తమ ఆకాంక్షను వెల్లడించారు. ఈ విషయాలన్నింటిని హజ్రత్ అబూ ఉబైదహ్ రజి హజ్రత్ ఉమర్ రజికు తెలియపర్చగా, హజ్రత్ ఉమర్ రజి బైతుల్ ముఖద్దస్ కోసం బయలుదేరినారు.

(తారీఖే తబ్రీ, సంపుటి 2, పుట 449, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012) (ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట 348, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ )

కాని హజ్రత్ అబూ ఉబైదహ్ గారి ఈ కథనం పట్ల కొందరు రచయితలు సంతృప్తిగా లేరు. ముహమ్మద్ హుస్సైన్ హైఖల్ ఈ విషయాన్ని గూర్చి ఈవిధముగా వ్రాసారు. దీనిని కూడ మనం వాస్తవానికి దూరమని ఖండించలేము. ఈ కథనము ఏమిటనగా, హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ లేదా హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి ఒంటరిగా లేదా కలసికట్టుగా మొత్తానికి బైతుల్ ముఖద్దస్‌ను ముట్టడి చేశారు. ఈ విషయాన్ని తబ్రీ, ఇబ్నే అసీర్, ఇబ్నే కసీర్ మొ॥వారు కూడ లిఖించారు. తబ్రీ కథనము మేరకు హజ్రత్ ఉమర్‌రజి సిరియా రావడానికి గల కారణమేమనగా, హజ్రత్ అబూ ఉబైదహ్ రజి బైతుల్ ముఖద్దస్‌ను ముట్టడి చేయగా, అక్కడి ప్రజలు

సిరియా మరియు ఇతర రాజ్యాలకు చెందిన నగరాలతో ఏయే నిబంధనల మేరకు ఒప్పందం చేసుకున్నారో ఆయా నిబంధనల మేరకే ఒప్పందం చేసుకోవడానికి సుముఖతను చూపారు. ఈ క్రమంలోనే వారు హజ్రత్ ఉమర్ రజి స్వయముగా వచ్చి ఒప్పందాన్ని సంపూర్ణం చేయాలనే ఒక షరతును విధించారు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఈ విషయాన్ని ఖిలాఫత్ ఆస్థానానికి చేరవేశారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి మదీనా నుండి బయలు దేరినారు. మరల వారు ఇలా తెలిపారు. మేము ఈ విషయాన్ని వాస్తవానికి భిన్నముగా భావిస్తున్నాము. ఎందుకనగా బైతుల్ ముఖద్దస్‌ను ముట్టడిచేసిన సమయంలో హజ్రత్ ఉబైదహ్ మరియు హజ్రత్ ఖాలిద్ హలబ్ మరియు ఇంతాకియా మరియు దాని చుట్టు ప్రక్కల నగరాలలోనే ఉన్నారు. ఆ నగరాల చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి నగరాలను వీరు జయించుటలోనే నిమగ్నమై ఉన్నారు. హర్‌ఖిల్ వీరికి వ్యతిరేకముగా రోహ్ ప్రాంతములో కూర్చొని, సైన్యాన్ని సమకూర్చుతున్నారు. అలాంటి సైన్యాన్ని కూడ వెనుదిరుగునట్లుగా చేశారు. ఈ సంఘటనలన్నియు బైతుల్ ముఖద్దస్‌ను ముట్టడి చేసిన సమయానికి చెందినవే అనగా హిజ్రి 15వ సంవత్సరం 636వ క్రీ.శ చెందినవి. వాస్తవమేమనగా, వారి అంచనా ప్రకారం ఈ ఇరువురు సేనాధిపతులు సిరియా దేశంలో విజయాల పరంపరను కొనసాగిస్తున్న తరుణంలోనే బైతుల్ ముఖద్దస్ ముట్టడి చేయబడింది. ఆ సమయంలో ఈ ఇరువురు సేనాధిపతులు హర్‌ఖిల్‌ను తన రాజధానిలో నిస్సహాయ స్థితిలో కూర్చునెటట్లు చేశారు. ఇలాంటి పరిస్థితులలో ఒకవైపు వారు అంతగా తీరికలేకుండా ఉండగా, మరోవైపు వారు లేదా వారిలో ఒకరు బైతుల్ ముఖద్దస్‌ను ముట్టడి చేశారు అని చెప్పడం సమంజసం కాదు. ఈ కారణం చేతనే దీనిని ఆమోదయోగ్యముగా భావించబడడం లేదు. ఇక ఇప్పుడు ఒకే ఒక కథనము మిగిలియున్నది. ఆ కథనము బైతుల్ ముఖద్దస్‌ను హజ్రత్ అమర్ బిన్ ఆస్ ముట్టడి చేశారు కాని ఆ ముట్టడి చాలా కాలం వరకు కొనసాగింది. తబ్రీ కూడ ఈ విషయాన్ని ముందుగానే పేర్కొన్నాడు. బైతుల్ ముఖద్దస్ వారు చాలా ఉత్సాహంతో, పట్టుదలతో ముసల్మానులతో యుద్ధం చేశారు. ఈ కథనమే మా దృష్టిలో సరైనది. పరిస్థితులు కూడ ఇందుకు అనుకూలముగానే ఉన్నాయి. అనగా, చేయబడుచున్న యుద్ధాల ద్వారా తెలియునదేమనగా, బైతుల్ ముఖద్దస్‌లో పదే పదే దాడులు జరుగుచుండేవి. ఆ దాడుల ద్వారా కూడ ఈ విషయమే బహిర్గతమవుతుంది.

(హజ్రత్ ఉమర్ ఫారూఖ్ ఆజం రజి రచయితు ముహమ్మద్ హుస్సైన్ హైకల్ పుట 365-366, ప్రచురణ ఇస్లామీ కుతుబ్ ఖానా లాహోర్)

ముహమ్మద్ హుస్సైన్ హైకల్ మరల ఇలా వ్రాసారు: ఆశ్చర్యకర విషయమేమనగా హజ్రత్ ఉమర్ రజి కేవలం ఒప్పందం చేసుకోవడానికి, ఒప్పంద పత్రంపై సంతకం చేయడానికి, దానిని ప్రకటించడానికి సైన్యాన్ని తీసుకొని రావడం. అంతకన్న ఆశ్చర్యకరమైన విషయమేమనగా బైతుల్ ముఖద్దస్ ప్రజలు ఒప్పందం చేసుకోవడం కోసం హజ్రత్ ఉమర్ రజిను మదీనా నుండి పిలిపించాలని నిబంధనను పెట్టడం. వాస్తవాన్ని పరిశీలించి చూసినచో ఒకవేళ మదీనా నుండి ఒక బృందం నిరంతరాయముగా ప్రయాణం చేసిన కూడ ఆ బృందం బైతుల్ ముఖద్దస్‌కు చేరుకోవడానికి 3 వారాల సమయం పడుతుందనే విషయం తెలిసి కూడ ఆహ్వానించడం. కావున నా దృష్టిలో సరైనదేమనగా, ముట్టడి చేపట్టి చాలా కాలమైనకూడ ఫలితం వెలువడకపోవడం, మరియు హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి శత్రువు సైన్యపు బలం మరియు బలగాలను గూర్చి హజ్రత్ ఉమర్ రజికు లేఖ వ్రాసి సహాయక సైన్యాన్ని కోరడం వంటివి హజ్రత్ ఉమర్ రజిను అసహనానికి గురి చేశాయి. అందుకే వారు ఒక సహాయ సైన్యాన్ని కోరినప్పుడు వారితో పాటు హజ్రత్‌ఉమర్ రజికూడ బయలు దేరినారు. ఆపై జాబియాలో బస చేశారు. ఈ ప్రాంతం సిరియా ఎడారి మరియు అర్దాన్ భూభాగాల మధ్యలో ఉన్నది. ఆ మధ్య కాలంలోనే హజ్రత్ అబూ ఉబైదహ్ రజి మరియు హజ్రత్ ఖాలిద్ రజిలు సిరియాను జయించు కార్యక్రమమును ముగించుకున్నారు. విషయం తెలుసుకున్న తరువాత హజ్రత్ ఉమర్ రజి వారి ఇరువురిని జాబియాలో వచ్చి కలువమని సందేశం పంపించారు. తద్వారా హజ్రత్ ఉమర్ రజి వారితో మరియు ఇతర సేనాధిపతులతో బైతుల్ ముఖద్దస్ విషయంలో సలహాలు సంప్రదింపులు జరిపి పటిష్ఠ చర్యలు తీసుకోవచ్చని భావించారు. అత్రూబూన్ మరియు సఫర్ న్యూస్ కు హజ్రత్ ఉమర్ రజి రాకను గూర్చి తెలిసిపోయింది. ఇక్కడ పేర్లలో కూడ భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. అరబి పుస్తకాలలో అర్తబూన్ అని లిఖించబడ్డాయి. కాని హైకల్ ఈ పేర్లతో ఏకీభవించలేదు. వారు స్వయముగా అన్వేషణ చేసి అత్రూబూన్ మరియు సఫర్ న్యూస్ అని తేల్చిచెప్పారు. అరబి పుస్తకాలలో సఫర్ వ న్యూస్ అని గలదు.

హజ్రత్ అబూ ఉబైదహ్ మరియు హజ్రత్ ఖాలిద్ రజిలు సిరియాలో ఎన్నో క్లిష్ట పరిస్థితులను అధిగమిస్తూ సాధించిన విజయాలను గూర్చి వారు తెలుసుకున్నారు. పైగా హజ్రత్ ఉమర్ రజి వారి ఇరువురితో సంప్రదింపులు జరుపుటకు తమ వద్దకు పిలిపించుకున్న విషయాన్ని కూడ ఆ శత్రు సేనాధిపతులు తెలుసుకొని ఇక బైతుల్ ముఖద్దస్‌ను మనం కాపాడుకోలేమని, ఎక్కువ రోజుల పాటు ముసల్మానులను ఎదురించ లేమని అర్థం చేసుకున్నారు. అనగా పోరాడడం సాధ్యంకాదని గ్రహించారు. అందుకని అత్రూబూన్ కొంత సైన్యాన్ని తీసుకొని ఈజిప్ట్‌కు పారిపోయాడు. ఒక మిగిలిన వృద్ధ ఫాద్రి తనకు ఎలాగైన అభయం లభిస్తుందని భావించి ముసల్మానులతో చర్చించుటకు ముందుకు వచ్చాడు. ఈ క్రమంలోనే హజ్రత్ అమీరుల్ మోమినీన్ రజి కూడ వస్తున్నారని, జాబియా వరకు చేరుకొని జాబియాలో బస చేశారని తెలుసుకొని ఒప్పందంను వ్రాసుకోవడానికి వారే స్వయముగా రావాలని ఒక షరతును విధించాడు. జాబియా మరియు బైతుల్ ముఖద్దస్‌ల మధ్య చాలా దూరం లేకుండెను. కావున సఫర్ న్యూస్ విన్నపాన్ని తిరస్కరించడానికి ఎలాంటి కారణాన్ని కూడ చెప్పే అవకాశం లేకుండెను. మరల వారుఇలా తెలిపారు. ఈ ఘటనయే వాస్తవంతో కూడినదని నేను భావిస్తున్నాను. ఈ ఘటనే సిరియా మరియు ఫలస్తీన్‌లపై చేయు దాడుల విషయంలో ఘటన ప్రకారంగా పూర్వాపరాలను చూసినచో సరైనవని అర్థమవుతున్నాయి. (హజ్రత్ ఫారూఖె ఆజం రజి, ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం పుట 358-368, ప్రచురణ ఇస్లామీ కుతుబ్ ఖానా లాహోర్)( తారీకుల్ ఖులఫా అర్రషిదీన్ అల్ ఫతూహాతు వాలి ఇన్‌జాజాత్‌అస్సియాసిత్ పుట 279, మక్తబతు షామిలతు).

మొత్తానికి ఆ లేఖలు అందిన వెంటనే హజ్రత్ ఉమర్ రజి తీసుకున్న సలహాలు సంప్రదింపులను గూర్చి మరల ఇలా వ్రాసారు. లేఖ అందడంతోనే హజ్రత్ ఉమర్ రజి ప్రముఖ అనుచరులందరిని సమావేశ పరిచారు. ఆపై చర్చించారు. ఈ క్రమంలో హజ్రత్ ఉస్మాన్ రజి ఇలా అన్నారు. క్రైస్తవులు భయభ్రాంతులకు గురైనారు. ఓటమిభయాన్ని చవిచూస్తున్నారు. కావున వారి విన్నపాన్ని తిరస్కరించినచో వారికి ఇంకా అవమానం జరుగుతుంది. ఆపై ముసల్మానులు వారిని చాలా హీనముగా చూస్తున్నారని భావించి ఎలాంటి షరతులు లేకుండానే ఆయుధాలు పడేస్తారు. కాని హజ్రత్ అలీ రజి ఇందుకు భిన్నముగా సలహా ఇచ్చారు. హజ్రత్ ఉమర్‌ను ఏలియా వెళ్ళమని ప్రోత్సహించారు. ముసల్మానులు చలిని, యుద్ధాన్ని, చాలా కాలం ముట్టడిని చేస్తూ, ఎంతో ఓర్పుతో జీవితాన్ని గడిపారు. కావున మీరు అక్కడికి వెళ్ళినచో మీకు మరియు ముసల్మానులకు శాంతి, సామరస్యతలతో కూడిన మనశ్శాంతి లభించును. ఒకవేళ మీరు వారితో ఒప్పందం చేసుకోవడంలో నిరాశకు గురి చేసినచో అది మీకు మంచిది కాదు. వారు కోటలోనే కూర్చొని ఇంకా ముసల్మానులతో పోరాడుతూనే ఉంటారు. వారికి వారి రాజ్యపు ఇతర ప్రాంతాల నుండి, రోమన్ చక్రవర్తి నుండి సైనిక సహాయము చేరుతుంది. ఇందుకు కారణం వారి దృష్టిలో బైతుల్ ముఖద్దస్‌కు చాలా ప్రాధాన్యంత గలదు. పైగా అది వారి సందర్శన క్షేత్రం. ఈ క్రమంలో హజ్రత్ ఉమర్ హజ్రత్ అలీ రజి అభిప్రాయాన్ని అంగీకరించారు. (అల్ ఫారూఖ్ షుబ్లీ నుఅమాని, పుట 124, ఇదారహ్ ఇస్లామియాత్ 2004) (హజ్రత్ ఉమర్ ఫారూఖ్ రజి ముహమ్మద్ హుస్సేన్ హైకల్ పుట 369, ప్రచురణ ఇస్లామీయ కుతుబ్ ఖానా లాహోర్).

ఈ ప్రయాణంలో హజ్రత్ ఉమర్ రజికు తోడుగా ప్రముఖ అనుచరులు, ముహాజిర్లు కూడ బయలుదేరినారు. వారిలో హజ్రత్ అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ కూడ ఉన్నారు. ఈ ప్రయాణంను గూర్చిన మరొక కథనము గలదు. అబూ సయీద్ ముఖ్బరి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ రజి ఉదయం వేళ నమాజ్ చదువుకొని తమ మిత్రులతో తమ ప్రయాణాన్ని ప్రారంభించారు. వారి వైపు ముఖమును త్రిప్పి ఇలా అన్నారు. అన్ని రకాల స్తోత్రములు అల్లాహ్‌కే చెందును. అతడే మనకు ఇస్లాం మరియు విశ్వాసం ద్వారా గౌరవాన్ని ప్రసాదించాడు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా మనకు కీర్తిని ప్రసాదించాడు. వారి ద్వారానే మనలను దుర్మార్గం నుండి మార్గదర్శనానికి తీసుకవచ్చాడు. వర్గాలలో విడిపోయిన మనలను ఒకటిగా చేశాడు. మన మనస్సులో ప్రేమానురాగాలను పుట్టించాడు. శత్రువులకు వ్యతిరేకముగా వారి ద్వారా మనకు సహాయాన్ని అందించాడు. అనేక నగరాలలో మనకు స్థిరత్వమును కల్పించాడు. వారి ద్వారానే మనం పరస్పరం ప్రేమానురాగాలతో సోదరులమైనాము. కావున మీరు ఈ అనుగ్రహాలకు అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పండి. ఇకపై కూడ ఇంకా ఎక్కువ సహాయాన్ని యాచించండి. ఆయా అనుగ్రహాలపై కూడ దేవుని కృతజ్ఞతలు తెల్పు భాగ్యమును యాచించండి. మీకు అనుగ్రహించబడిన అనుగ్రహాలలో మీరు నడిచే వాటిని అతడు పూర్తి చేయాలని దుఆలు చేయండి. ఎందుకనగా వైభవోపేతుడైన అల్లాహ్ తనవైపు ఆసక్తి చూపడంను కోరుకుంటాడు. కృతజ్ఞతలు తెల్పువారికి అతడు అధికముగా అనుగ్రహిస్తాడు. హజ్రత్ ఉమర్ రజి తన ప్రయాణంను ప్రారంభించి తిరిగి మదీనా చేరుకునే వరకు ప్రతి రోజు ఉదయం వేళ ఈ పదాలనే ఉచ్చరిస్తూ ఉండేవారు. వాటిని వదిలి వేయలేదు. (అల్ ఇక్తిఫా బిమా తజ్‌మనా మిన్ ముఘాజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి

వసల్లం వ సలాసతుల్ ఖులఫాఅ సంపుటి 2, భాగం 1, పుట 292–293, ఆలముల్ కుతుబ్ బెహ్రూత్ 1997) అనగా ఈ ఒక్క సందేశాన్నే ప్రతిరోజు ఇచ్చేవారు.

జాబియాకు చేరుకొని కలవండి అని ముందుగానే ముసల్మాను సేనాధిపతులకు సమాచారంను అందించడం జరిగింది. సమాచారం ప్రకారం యజీద్ బిన్ అబూ సుఫ్యాన్ మరియు ఖాలిద్ బిన్ వలీద్‌లు మొ॥వారు వారిని జాబాన్‌లోనే స్వాగతించారు. సిరియా దేశంలో ఉండడం వలన ఆ సేనాధిపతులలో అరబ్ దేశ నిరాండంబరత కనిపించలేదు. ఈ క్రమంలోనే వారు హజ్రత్ఉమర్ రజి ముందుకు వచ్చినప్పుడు వారి రూపురేఖలలో మార్పు కనిపించింది. శరీరంలో మాంసం, క్రొవ్వు కనిపించగా, వారి శరీరంపై ఆడాంభర సామాగ్రితో పాటు తళుకు మెరుపులతో కూడిన దుస్తువులుకూడ ఉన్నాయి. వారు ధరించిన దుస్తువులు వేషాధారణ వలన వారు అరబ్‌యేతరులుగా కనిపించసాగారు. హజ్రత్ ఉమర్ రజికు చాలా కోపం వచ్చింది. గుర్రంపై నుండి త్వరగా క్రిందికి దిగి వారిపై పీచూ పదార్ధాలను విసురుతూ మీరు ఇంత త్వరగా అరబ్‌యేతర అలవాట్లను అలవర్చు కున్నారా? అని మందలించారు. అందుకు వారు ఇలా సమాధానం ఇచ్చారు. చొక్కాల క్రింది ఖడ్గాలు ఉన్నాయి. అనగా మేము మా సైనిక లక్షణాలను వదిలి వేయలేదని అర్థం. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి అలాగైనచో మంచింది అని మెచ్చుకున్నారు. (అల్ ఫారూఖ్, షబ్లీ నూఅమాని, పుట 124, ఇదారతుల్ ఇస్లామీయాత్ 2004).

బహిర్గతముగా మీరు ఇక్కడి వారి వేషధారణను అలవర్చుకున్నప్పటికి మీ అరబ్ లక్షణాలను విడిచిపెట్టనిచో మీకు మంచియే చేకూరుతుంది. మరిక కథనములో ఈ విధముగా గలదు. యజీద్ బిన్ అబూ సుఫ్యాన్ ఇలా అన్నారు. ఓ అమీరుల్ మోమినీన్ ! మా వద్ద దుస్తువులు, జంతువులు చాలా ఎక్కువగానే ఉన్నాయి. ఇక్కడి జీవితం చాలా బాగుగా ఉన్నది. సామాగ్రి చాలా తక్కువ ధరకే లభిస్తుంది. మీరుకొరుకున్నట్లునే ముసల్మానులు జీవిస్తున్నారు. ఒకవేళ మీరు ఈ తెల్లటి దుస్తువులను ధరించి, గొప్ప గొప్ప సవారీలపై ప్రయాణం చేసినచో , ఇక్కడి ధన్యమును ముసల్మానులకు పంచిపెట్టినచో ఈ చర్య మీకు చాలా కీర్తిని ప్రసాధించును. పైగా రాజరిక పాలనలో కూడ మీకు చాలా గౌరవ మర్యాదలు చేకూరును. ఈ అరబ్‌యేతరుల దృష్టిలో మీరు చాలా గొప్పవారుగా నిలుస్తారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. ఓ యజీద్ అలా జరుగుదు. దేవుని ప్రమాణం నేను ఈ రూపు రేఖలను, నడవడికను మార్చుకోను. ఈ విధానంనే నా ఇరువురు మిత్రులు అనుసరిస్తుండగా నేను చూశాను. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూ బకర్ రజి. వారు ఏ విధముగా జీవితాన్ని గడిపారో నేను కూడ ఆ విధముగానే జీవితాన్ని గడుపుతాను. నేను ప్రజల కోసం ఆడంభరతను అలవర్చుకోను. ఒకవేళ నేను అలా చేసినచో నా దేవుని దృష్టిలో నేను చులకనై పోవచ్చునని భయపడుతున్నాను. ప్రజల ముందు నేను పేరు ప్రఖ్యాతలు సాధించి ,దేవుని ముందు అవమానించబడడం నేను కోరుకోవడం లేదు. కావున హజ్రత్ ఉమర్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజిలు జీవించిన విధముగానే జీవించారు. అలాగే వారు ఈ లోకం నుండి పరలోకానికి వెళ్ళిపోయారు. (అల్ ఇక్తఫా బిమా తజ్మన మిన్ ముఘాజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వ సలాసతుల్ ఖులఫాఅ సంపుటి 2,భాగం 1, పుట 295, ఆలముల్ కుతుబ్ బెహ్రూత్ 1997).

ముసల్మానులు మరియు క్రైస్తవుల మధ్య ఏవిధముగా సంధి కుదిరింది? ఏలియా ప్రజల దృష్టిలో ఒప్పందమును ఎక్కడ వ్రాసుకున్నారు అనే విషయమును గూర్చి అనేక మంది రచయితలు ఇలా తెల్పినారు. జాబియా ప్రాంతంలోనే క్రైస్తవులకు, ముసల్మానులకు ఒప్పందం కుదిరింది. జాబియా ప్రాంతంలో హజ్రత్ ఉమర్ రజి సైనికులతో కూర్చొని ఉండగా ఒక్కసారిగా కొన్ని సవారీలు తమ వైపు రావడం కనిపించాయి. కొందరు గుర్రాలను పరుగెత్తించుకుంటూ వస్తున్నారు. వారి ఖడ్గాలు మెరుస్తున్నాయి. వెంటనే ముసల్మానులు తమ ఆయుధాలను చేత పట్టుకొని సిద్ధముగా ఉన్నారు. ఏం జరిగింది? అని హజ్రత్ ఉమర్ రజి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సవారీల వైపు చూపించగా మీరు భయపడకండి. వారు అభయాన్ని పొందుటకు వస్తున్నారు అని వారికి సమాధానం ఇచ్చారు. వారు ఏలియా నగర వాసులు, వారికి హజ్రత్ ఉమర్ రజి అభయాన్ని వ్రాసి ఇచ్చారు. (తారీఖే తబ్రీ అనువాదం, సంపుటి 2, భాగం 2, పుట 369–370, నఫీస్ అకాడమీ కరాచి 2004) (అల్ ఫారూఖ్ రచయిత షబ్లీ నుఅమానిపుట 125, ఇదారహ్ ఇస్లామీయాత్ 2004)

మరొక కథనములో ఈ విధముగా గలదు. అల్లామా బిలాజరి, ముహమ్మద్ హుస్సైన్ హైకల్ ఇరువురు ఇలా వ్రాసారు. సంధి జాబియాలో గాకుండా ఏలియా నగరంలో జరిగింది. మరల ముహమ్మద్ హుస్సేన్ హైకల్ తమ పుస్తకంలో మరొక చోట ఈ విధముగా వ్రాసారు. ఒప్పందం జాబియాలో కుదుర్చుకున్నారు.

(హజ్రత్ ఉమర్ ఫారూఖ్ ఆజం రజి రచయిత ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం పుట 368,371, ప్రచురణ ఇస్లామీయ కుతుబ్ ఖానా లాహెూర్ )( ఫతూహల్ బల్దాన్ పుట 88, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ )

ముసల్మానులు మరియు ఏలియా నగర ప్రజల మధ్య కుదుర్చుకున్న ఒప్పందం లిఖిత పూర్వకముగా ఇలా గలదు. ఇది తబ్రిలో పొందుపర్చబడింది.

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం. అల్లాహ్ దాసుడైన అమీరుల్ మోమినీన్ ఏలియా ప్రజలకు ఇస్తున్న అభియ పత్రమిది. వారి ప్రాణాలు, వారి ఆస్తులు, వారి ప్రార్థనా మందిరాలు, వారి సిలువలు, ఆరోగ్యవంతులు, అనారోగ్యముతో ఉన్నవారందరికి, వారి జాతి ప్రజలందరికి అభయమును కల్పిస్తున్నాము. ఎవరు కూడ వారి ప్రార్థన మందిరాలలో బస చేయకూడదు. వాటిని కూల్చి వేయబడవు. వారి ప్రార్థన మందిరాలలో ఎలాంటి కుదింపు చర్యలకు పాల్పడబడదు. వారి చర్చీలకు ఎలాంటి నష్టాన్ని చూకూర్చబడదు. ధర్మము విషయంలో వారిపై ఎలాంటి బలవంతపు చర్యలు చూయబడవు. వారి ఎవ్వరు కూడ ఎలాంటి ఇబ్బందికి గురి చేయబడరు. ఏలియాలో వారితో పాటు మరే ఇతర యూదులు నివాసం ఉండకూడదు. ఏలియా ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజల వలే జిజియాను చెల్లించెదరు. వారు రోమన్ సైనికులను, ఇతర విద్రోహ చర్యలకు పాల్పడే వారిని ఏలియా ప్రాంతంను వెళ్ళగొట్టవలెను. ఏలియా నుండి వెళ్ళగొట్టబడిన వారు, వారి సురక్షిత ప్రాంతాలకు చేరువరకు కూడ ప్రాణ, ధన పూరితమైన అభయాన్ని కల్పించబడును. వారిలో ఎవరైన ఏలియాలోనే నివాసం ఉండదలచినచో వారు కూడ సురక్షితముగానే ఉండవచ్చును, కాని వారు కూడ ఏలియా ప్రజల వలే జిజియాను చెల్లించవలసి ఉంటుంది. అదే విధముగా ఏలియా ప్రజలలో ఎవరైన తమ ప్రాణాలతో, సంపదలతో రోమన్ రాజ్యాలవైపు వెళ్ళదలచినచో వారు తమ ప్రార్థన మందిరాలను, సిలువలను వీడి నిచ్చింతగా వెళ్ళవచ్చును. వారి ప్రాణాలు, వారి ప్రార్థన మందిరాలు, వారి చర్చీలు అన్నియు సురక్షితముగానే ఉంటాయి. మీరు వదిలి పెట్టి వెళ్ళిన కూడ అవి సురక్షితముగానే ఉంటాయి. వారు కూడ వారి ప్రాంతాలకు చేరువరకు సురక్షితముగానే ఉంటారు. ఏలియాలో యుద్ధం జరుగడానికి ముందు ఎవరు ఎవరు వ్యవసాయం చేసేవారో వారందరు స్వతంత్రముగా మరల వ్యవసాయం చేసుకోవచ్చును. వారు కూడ ఏలియా ప్రజల వలే జిజియాను చెల్లించవలసి ఉంటుంది. ఎవరైతే రోమన్ రాజ్యాలవైపు వెళ్ళదల్చుకున్నారో వారు నిచ్చింతగా వెళ్ళవచ్చును. ఎవరైతే తమ గృహాలవైపు తిరిగి రావాలని భావిస్తున్నారో వారు కూడ నిచ్చింతగా తిరిగి రావచ్చును. వారి నుండి ఎలాంటి జిజియా వసూలు చేయబడదు. వారు తమ వ్యవసాయం నుండి వచ్చిన ఆధాయం నుండి నిబంధనల మేరకు కొంత మొత్తమును చెల్లించవలసి ఉండును. ఎవరైతే ఈ ఒప్పందమును స్వీకరించి జిజియాను చెల్లిస్తుంటారో వారిని అల్లాహ్ కరుణించును. వారి రక్షణకు అల్లాహ్ ప్రవక్త, ఖలీఫాలు మరియు విశ్వాసుల బాధ్యులు.

ఈ ఒప్పందంపై హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్, హజ్రత్ అమర్ బిన్ ఆస్, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్, హజ్రత్ ముఆవియా బిన్ అబూసుఫ్యాన్‌లు సంతకాలు చేశారు. (తారీఖే తిబ్రీ సంపుటి 2, పుట449, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)

తారీఖ్ ఇబ్నే ఖుల్దూన్ ప్రకారం ఈ ఒప్పందం ద్వారా కొన్ని విషయాలు తెలుస్తున్నాయి. మొదటిది: ముసల్మానులు తమ ధర్మాన్ని ఖడ్గము ద్వారా వ్యాపింపజేసుకోలేదు. రెండవది :ముసల్మానుల పాలనలో ఇతర మతాలకు చెందిన వారికి పూర్తి స్వాతంత్రమును కల్పించడం జరిగింది. మూడవది: ఇతర జాతుల నుండి బలవంతముగా జిజియా వసూలు చేయబడలేదు. వారికి నివాసం ఉండే అధికారం, జిజియాను తమ స్థోమతను బట్టి చెల్లించు అవకాశంను కల్పించడం జరిగింది. ఈ విధానాల ద్వారా వారికి అభయాన్ని కల్పించసాగారు. (తారీఖ్ ఇబ్నే ఖుల్దూన్ సంపుటి 3, భాగం 1, పుట 208, దారుల్ ఇషాఅత్ కరాచి 2009).

ఈ ఒప్పందంను గూర్చి రమ్లా ప్రాంతానికి చెందిన ప్రజలు తెలియగానే వారు కూడ అమీరుల్ మోమినీన్‌తో ఇలాంటి ఒప్పందాన్ని చేసుకోవడానికి ఆత్రుతను చూపించారు. అదే విధముగా ఫలస్తీనీయులు ఎదురుచూడసాగారు. లద్దూ ప్రాంత ప్రజలకు హజ్రత్ ఉమర్ రజికు ఒక లేఖను వ్రాసారు. వారు రజి ఆ లేఖలో లద్దూ నగరానికి చుట్టు ప్రక్కల ఉన్న నగారలను గూర్చి ప్రస్తవన కూడ చేశారు. ఆయా ప్రాంతాల వారు తరువాత కాలంలో ముసల్మానుల పాలనను అంగీకరించారు. హజ్రత్ ఉమర్ రజి తమ లేఖలో లద్దూ ప్రజల ప్రాణ, ధన, ప్రార్థన మందిరాలు, చర్చీలకు, ఆరోగ్యవంతులకు, అనారోగ్యులకు అందరికి అభయాన్ని కల్పిస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఆపై ఒకవేళ వారు సిరియా ప్రాంత ప్రజలు జిజియా చెల్లించినచో వారి ధార్మిక విషయంలో ఎలాంటి ఒత్తిడిలు గాని, బలవంతాలు గాని చేయబడవని కూడ పేర్కొన్నారు. మత విభేదాల వలన వారికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా

చూస్తామని తెలిపారు. ఈ ముఖ్య కార్యక్రమాలన్నియు పూర్తి అయిన తరువాత అమీరుల్ మోమినీన్ ఫలస్తీన్‌పై ఇద్దరు అధికారులను నియమించారు. దేశాన్ని రెండు భాగాలుగా విభజించి ఇరువురికి బాధ్యతలను అప్పగించారు. ఈ క్రమంలోనే ముఖ్య రాజధాని అయినా రమ్లా ప్రాంతానికి అల్కమా బిన్ హకీంను, ఏలియా ప్రాంతానికి అల్కమా బిన్ ముజజిజ్‌ను అధికారులుగా నియమించారు.

( హజ్రత్ ఉమర్ ఫారూఖే ఆజం రచయిత ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం, పుట 373, ప్రచురణ ఇస్లామీయ కుతుబ్ ఖానా లాహోర్ )హజ్రత్ ఉమర్ రజి బైతుల్ ముఖద్దస్ పర్యటనను గూర్చి ఈ విధముగా లిఖించబడింది. హజ్రత్ ఉమర్ రజి ఏలియా ప్రాంత ప్రజలకు అభయంను కల్పిస్తూ శాంతి భద్రతలను నెలకొల్పిన తరువాత అక్కడే ఇస్లామీయా సైన్యాన్ని వేచి ఉండమని ఆదేశాలు పంపారు. ఆపై వారు రజి జాబియా నుండి బైతుల్ ముఖద్దస్‌కు బయలు దేరినారు. మరల ఇలా లిఖించబడింది. వారు రజి బయలుదేరు క్రమంలో తమ గుర్రంపై స్వారి కాగా, ఆ గుర్రపు కాలికి ఏదో నొప్పి ఉన్నందున అది సరిగా నడవలేక పోయింది. అప్పుడు ఒక టర్కీ ప్రాంతానికి చెందిన మరొక గుర్రమును హజ్రత్ ఉమర్ రజి కొరకు ఏర్పాటు చేయడమైనది. దానిపై వారు రజి స్వారి చేయగా అది కూడ సరిగా నడవలేకపోయింది. ఫలితముగా హజ్రత్ ఉమర్ రజి తమ ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు. కొన్ని రోజుల వరకు ఆ గుర్రానికి వైద్యం చేశారు. ఆ గుర్రం బాగుపడిన తరువాత హజ్రత్ ఉమర్ రజి దానిని తెప్పించి మరల స్వారి చేసి బైతుల్ ముఖద్దస్‌కు బయలుదేరినారు. (తారీఖే తిబ్రీ అనువాదం సయ్యద్ ముహమ్మద్ ఇబ్రాహీం నద్వీ సంపుటి 2, భాగం 2, పుట 809, దారుల్ ఇషాఅత్ 2003).

హజ్రత్ ఉమర్ రజి బైతుల్ ముఖద్దస్ సమీపంనకు చేరుకోగా, హజ్రత్ అబూ ఉబైదహ్ మరియు ఇతర సేనాధిపతులు హజ్రత్ ఉమర్ రజిను సాధరముగా ఆహ్వానించారు. హజ్రత్ ఉమర్ రజి సాధారణ దుస్తువులు ధరించి, ఎంతో నిరాడంభరముగా బైతుల్ ముఖద్దస్‌కు చేరుకున్నారు. వారి ఈ నిరాడంభరతను చూసి క్రైస్తవులు ఏమనుకుంటారో అనే ఉద్దేశంతో కొందరు ముసల్మానులు ఖరీదైన దుస్తువులను అందిస్తూ వాటిని ధరించమని విన్నవించుకున్నారు. కాని హజ్రత్ ఉమర్ రజి అల్లాహ్ మనకు ఇస్లాం ద్వారనే గౌరవాన్ని ప్రసాధించాడు, కావున మనకు ఆ గౌరవమే సరిపోతుందని తెల్పుచూ వారి విన్నపాన్ని తిరస్కరించారు.

క్రైస్తవ ఫాద్రీలు స్వయముగా వారే ముందుకు వచ్చి నగరపు తాళం చెవులను హజ్రత్ ఉమర్ రజికు అప్పగించారు. ముందుగా వారు రజి మస్జిద్ అక్సాను సందర్శించారు. ఆ తరువాత క్రైస్తవుల చర్చిని సందర్శించారు. హజ్రత్ ఉమర్ రజి క్రైస్తవుల చర్చీలను సందర్శిస్తున్న క్రమంలోనే నమాజ్‌కు సమయం అయినది. క్రైస్తవులు చర్చిలోనే నమాజ్‌ను చదువుకొనుటకు అనుమతినిచ్చారు. కాని తరువాత తరం వారు ఈ చర్యను ఆధారముగా చేసుకొని క్రైస్తవుల చర్చిని ఎక్కడ మస్జిద్‌గా మారుస్తారో అనే భయంతో హజ్రత్ ఉమర్ రజి బయటికి వెళ్ళి నమాజ్ చదివినారు.

ఏలియాలో బస చేసినప్పుడు ఇస్లామీయా సైన్యపు నాయకులు హజ్రత్ ఉమర్‌రజికు ఒక్కొక్కరుగా విందునిచ్చారు. వారు భోజనాలను తయారు చేసిన తరువాత హజ్రత్ ఉమర్ రజిను తమ తమ గుడారములోకి ఆహ్వానించేవారు. హజ్రత్ ఉమర్ రజి వారిని ప్రోత్సహించడం కోసం వారి విందును స్వీకరించేవారు. కాని హజ్రత్ అబూ ఉబైదహ్ రజి వారికి విందుకు ఆహ్వానించలేదు. కావున హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబూ ఉబైదహ్ రజితో నీవు తప్ప సైన్యానికి చెందిన నాయకులందరు నాకు విందునిచ్చారు, మరి మీరెందుకు ఆహ్వానించడం లేదు అని అడుగగా, అందుకు అబూ ఉబైదహ్ రజి "ఓ అమీరుల్ మోమినీన్! ఒకవేళ నేను మీకు విందును ఇచ్చినచో మీరు మీ కన్నీళ్ళను అదుపు చేసుకోలేరని భయపడుచున్నాను" అని సమాధానం ఇచ్చారు అనగా ఉద్వేగానికి లోనైపోతారు అని అర్థం. హజ్రత్ ఉమర్ రజి వారి గుడారంలోకి ప్రవేశించి చూడగా, అందులో ఏమియును లేవు. కేవలం అక్కడ గుర్రము పై వేసి కూర్చునే తోలు పట్టా మరియు గద్ది తప్ప మరేమి కనిపించలేదు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఆ రెండింటినే తమ నిద్ర వస్త్రములుగా ఉపయోగించేవారు. తోలు పట్టాను క్రింద పర్చుకునేవారు, గద్దిని తలదిండుగా ఉపయోగించుకునేవారు. ఒక మూలకు ఎండిపోయిన ఒక రొట్టె ఉన్నది. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఆ ఎండిన రొట్టెను తీసుకవచ్చి నేలమీద కూర్చున్న హజ్రత్ ఉమర్ రజికు ముందు పెట్టారు. ఆపై ఒక మట్టి పాత్రలో మంచినీళ్ళను, కొంత ఉప్పును తీసుకవచ్చి వారికి అందించారు. హజ్రత్ ఉమర్ రజి ఆ దృశ్యాన్ని చూసి బాగా ఏడ్చారు. ఆపై హజ్రత్ అబూ ఉబైదహ్ రజిను గట్టిగా హత్తుకొని నీవు నా సోదరుడివి. నా మిత్రులలో నీవు తప్ప మరెవరు కూడ ఈ ప్రపంచం నుండి పొందినట్లుగాని, ఈ ప్రపంచానికి ఇచ్చినట్లుగాని లేరు అని అన్నారు. అప్పుడు హజ్రత్ అబూ ఉబైదహ్ రజి మీరు నా విందును స్వీకరించినచో మీరు మీ కన్నీటిని ఆపుకోలేరని నేను మీతో ముందుగానే చెప్పలేదా? అని అన్నారు.

ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి బయటికి వచ్చి ప్రజల ముందు నిలబడి ముందుగా అల్లాహ్ ను కొనియాడారు. దానికి అల్లాహ్ అర్హుడే. ఆ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్ షరీఫ్‌ను పంపించారు. ఇలా ఉపన్యసించారు. ఓ ముస్లింలారా! నిశ్చయముగా అల్లాహ్ తాలా మీతో చేసిన వాగ్దానాలను నేరవేర్చి చూపినాడు. శత్రువులకు భిన్నముగా అతడు మీకు సహాయాన్ని అందించాడు. మిమ్ములను ఈ దేశాలకు వారసులను చేశాడు. మీకు భూమండలంపై స్థిరత్వమును ప్రసాదించాడు. కావున మీరు మీ దేవునికి కృతజ్ఞతలు తెల్పుకోండి. మీరు దేవుని ఆగ్రహానికి గురి చేయు పనుల నుండి దూరముగా ఉండండి. ఎందునగా కృతజ్ఞతర రహిత పనులు దేవుని అనుగ్రహానికి విలువనివ్వని విధముగా ఉంటుంది. అల్లాహ్ తాలా ఏదేని జాతికి వరాలు ప్రసాదించినచో ఆ జాతి ప్రజలు కృతజ్ఞత రహితముగా వ్యవహరించినట్లుగా చాలా తక్కువ ఉదాహరణలు ఉన్నాయి. త్వరగా ప్రాయశ్చిత్తం చేసుకోనిచో వారి వరాలు, వారి గౌరవాలు వారి నుండి తీసుకోబడుతాయి. అనగా ఒకవేళ ఏదైన కృతజ్ఞత రహిత చర్యకు పాల్పడినచో వెంటనే ప్రాయశ్చిత్తం చేసుకోనట్లైతే వారి గౌవర మర్యాధలు, పేరు ప్రతిష్టలు కనుమరుగైపోతాయి. వారి అనుగ్రహాలు ఇతరులకు వర్తిస్తుంటాయి. వారిపై వారి శత్రువులు ఆధిక్యులవుతారు. ఏలియాలో అనేక మంది సైనికులు, సేనాధిపతులు, పన్నులు వసూలు చేయు అధికారులు ఏకమైయ్యారు. కావున హజ్రత్ ఉమర్ రజి చాలా రోజుల వరకు అక్కడే బస చేశారు. ఆ సమయంలో కొన్ని విలువైన సూచనలు, మార్గదర్శకాలు ఇచ్చారు.

ఒక రోజు హజ్రత్ బిలాల్ రజి వచ్చి మన అధికారులు పక్షుల మాంసంకు, మైదా పిండితో చేసిన రొట్టెలకు బాగా అలవాటు పడ్డారు, కాని ముసల్మాను సైనికులకు సాధారణమైన భోజనమే లభించడం లేదు అని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై హజ్రత్ ఉమర్ రజి అధికారులను ప్రశ్నించారు. అందుకు వారు అరబ్ ప్రాంతంలో ఒక రొట్టె మరియు కొన్ని ఖర్జూర పండ్లు ఏ ధరకు లభిస్తాయో అంతే ధరకు ఈ ప్రాంతంలో పక్షుల మాంసం మరియు మైదా పిండి లభిస్తుందని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఉమర్ రజి "మీరు ఇలాంటి భోజనానికి అలవాటు పడకూడదని అధికారులను వారించలేదు. కాని యుద్ధ సంపద నుండి సైనికులకు జీతాలే కాకుండా సైనికుల భోజన ఖర్చులు కూడ చెల్లించే విధముగా ఆదేశాలు జారి చేశారు. సైనికులకు జీతంతోపాటు భోజన ఖర్చులు కూడ చెల్లించే ఏర్పాట్లు చేశారు. ఈ అంశంను గూర్చిన వివరములు ఈ విధముగా గలవు. హజ్రత్ యజీద్ బిన్ అబూ సుఫ్యాన్ ఇలా విన్నవించుకున్నారు. ఈ ప్రాంతంలో సరుకులు చాలా తక్కువ ధరకే లభిస్తున్నాయి. మాకు లభించే జీతంతో మేము చాలా రోజుల వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జీవితాన్ని కొనసాగించవచ్చును. హజ్రత్ బిలాల్ రజి తెల్పినట్లుగా ఆయా పదార్థాలు కూడ మాకు తక్కువ ధరకే లభిస్తాయి. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. ఒకవేళ మీరు చెప్పినట్లుగా తక్కువ ధరకే లభించినచో తృప్తిగా భుజించండి. కాని మీరు తీసుకునే భోజన సామాగ్రి వాటి ధరలను నా ముందు ప్రవేశపెట్టండి. ఆ తరువాత నేను నగరాలకు, గ్రామాలకు చెందిన పేద ముసల్మానులకు తగినంత రేషన్ సరుకులను అందించుటకు నేను ఒక బడ్జెట్‌ను రూపొందిస్తాను. ఆ బడ్జెట్ ప్రకారముగా మీరు ముసల్మానులకు వారి వారి అవసరాల మేరకు ప్రతి ఇంటికి గోదుమలను, జొన్నలను, తేనే, ఆలీవ్ నూనె వంటి నిత్యవసర వస్తువులను అందించడం అని అదేశించారు. ఆ తరువాత వారు రజి పేద మరియు తక్కువ సంపాధన గల ముసల్మానులను ఉద్దేశిస్తూ "మీ కోసం ముందుగా నిర్దేశించబడిన వాటిని మీ సేనాధిపతులు మీకు ప్రతి నెల చెల్లిస్తుంటారు. ఇక ఇప్పుడు ప్రస్తావించుచున్న సామాగ్రి మీకు అధనముగా నేనే స్వయముగా బైతుల్ మాల్ నుండి పంపిస్తాను. ఒకవేళ ఏ సేనాధిపతి అయినా మీకు ఈ సామాగ్రిని ఇవ్వని పక్షంలో మీరు నేరుగా నాకు ఫిర్యాధు చేయండి. నేను వెంటనే వారిని పదవి నుండి తొలిగిస్తాను" అని తెలిపారు. ఏలియాలో బస చేయుచున్న తరుణంలోనే ఒకసారి నమాజ్ సమయమైనది. కావున ప్రజల ఆకాంక్ష మేరకు హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ బిలాల్ రజిను అజాన్ ఇవ్వమని ఆదేశించారు.

అందుకు హజ్రత్ బిలాల్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత నేను మరెవరి కొరకు కూడ అజాన్ ఇవ్వకూడదని నిశ్చయించుకున్నాను. కాని మీ కోరిక మేరకు అజాన్ ఇచ్చెదను అని అన్నారు. మొత్తానికి హజ్రత్ ఉమర్ రజి ఆదేశానుసారం హజ్రత్ బిలాల్ రజి అజాన్ ఇచ్చారు. అనుచరులందరికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలం గుర్తుకువచ్చింది. ఫలితముగా వారు ఎంతగా ఏడ్చినారనగా, చివరికి వారు దు:ఖముతో తల్లడిల్లిపోయారు. హజ్రత్ ఉమర్ రజి కూడ ఎక్కువగా ఏడవడం వలన గొంతు బొంగురు బోయింది. చాలా రోజుల వరకు సరిగా మాట్లాడలేక పోయారు. బైతుల్ ముఖద్దస్ నుండి తిరుగు ప్రయాణంలో హజ్రత్ ఉమర్ రజి దేశం మొత్తాన్ని పర్యటించారు. సరిహద్దులను

పర్యవేక్షించారు. దేశ రక్షణ కొరకు తగు చర్యలు తీసుకున్నారు. (అల్ ఫారూఖ్, షబ్లీ నుఅమాని పుట 125-126, ఇదారహ్ ఇస్లామీయాత్ కరాచి 2004)( ఫతూహు ష్షామ్ అనువాదం సంపుటి 2, పుట 224, మక్తబ అలా హజ్రత్ దర్బార్ మార్కేట్ లాహోర్ సెప్టెంబర్ 2008) (ఖులఫాయే రాషిదీన్ పుట 126-127 మక్తబ రహ్మానియ లాహోర్) (అల్ ఇక్తఫా బిమా తజ్మన మిన్ ముఘాజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వ సలాసతుల్ ఖులఫాఅ సంపుటి 2, భాగం 1, పుట 295-296 ఆలముల్ కుతుబ్ బెహ్రూత్ 1997).

హజ్రత్ ఉమర్ రజి గారి బైతుల్ ముఖద్దస్ పర్యటన ఉద్దేశము కూడ పూర్తి గావించబడింది. కావున ఏ మార్గం ద్వారా వారు బైతుల్ ముఖద్దస్‌కు వచ్చారో, ఆ మార్గం ద్వారానే తిరిగి మదీనాకు బయలుదేరి, జాబియా ప్రాంతానికి చేరుకొని ఫారూఖే ఆజమ్ హజ్రత్ ఉమర్ రజి కొన్ని రోజుల వరకు అక్కడే బస చేశారు. ఆ తరువాత వారు తమ గుర్రంపై స్వారి చేస్తూ ప్రయాణాన్ని ప్రారంభించారు. అమీరుల్ మోమినీన్ ఫలస్తీన్‌లో ఏ ఏ పనులు చేశారో వాటిని గూర్చిన సమాచారం హజ్రత్ అలీ రజి మరియు ఇతర ముసల్మానులకు తెలిసిపోయింది. కావున వారు మదీనా నగరానికి ముందు వారి రజి కోసం ఎంతో గొప్ప వైభవముగా స్వాగతంను పలికారు.

(హజ్రత్ ఉమర్ ఫారూఖ్ ఆజం ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం పుట 382, ప్రచురణ ఇస్లామీ కుతుబ్ ఖానా లాహోర్ )

హజ్రత్ ఉమర్ రజి ముందుగా మస్జిద్యే నబ్వీకి చేరుకొని మెంబర్ వద్ద రెండు రకాతుల నమాజ్‌ను సల్పినారు. ఆ తరువాత మెంబర్‌పై నిలబడగా, ముసల్మానులు వారికి చుట్టు ప్రక్కల ఏకమైయ్యారు. వారు రజి నిలబడి, అల్లాహ్ తాలా యొక్క స్తోత్రములను పలికారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్‌ను పంపారు. ఆ తరువాత ఇలా ప్రసంగించారు. ఓ ప్రజలారా! అల్లాహ్ తాలా నిశ్చయముగా ఈ సమాజంపై ఉపకారం చేశాడు. ఫలితముగా ప్రజలు అల్లాహ్‌ను ప్రసంశిస్తూ, కృతజ్ఞతలు తెల్పవలెను. అల్లాహ్ తాలా ఈ సమాజ సందేశానికి గౌరవాన్ని కల్పించాడు. వారిని ఒకే తాటిపై ఏకం చేశాడు. వారికి విజయాన్ని ప్రసాదించాడు. శత్రువులకు భిన్నముగా ముసల్మాను సైనికులకు సహాయం అందించాడు. వారికి కూడ గౌరవాన్ని ప్రసాదించాడు. వారికి భూమండలంపై స్థిరత్వమును ప్రసాదించాడు. వారిని అన్యారాధుల ప్రాంతాలకు, వారి గృహాలకు, వారి సంపదలకు వారసులను చేశాడు. కావున అనుక్షణం అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుచూ ఉండండి. ఫలితముగా అతడు మీకు ఇంకా అధికరెట్లు అనుగ్రహించును. అతడు మీపై అనుగ్రహింపజేసిన వరములకు బదులుగా అల్లాహ్‌ను ప్రశంసించుము. ఫలితముగా అతడు ఎల్లప్పుడు మీపై ఆ అనుగ్రహాలను స్థిరముగా ఉంచును. అల్లాహ్ తాలా మిమ్ములను, నన్ను కృతజ్ఞులుగా మార్చుగాకా!. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి మెంబర్‌పై నుండి క్రిందికి దిగి వచ్చారు. (అల్ ఇక్తఫా బిమా తజ్మన మిన్ ముఘాజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వ సలాసతుల్ ఖులఫాఅ సంపుటి 2, భాగం 1, పుట 305-306, ఆలముల్ కుతుబ్ బెహ్రూత్ 1997).

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి ఇలా తెలిపారు: యురోషలంను ముట్టడి చేసిన రోజులలో ఫాద్రీలు మీ ఖలీఫా ప్రత్యక్షముగా ముందుకు వచ్చినప్పుడే మేము చర్చలకు ముందుకు వస్తాము అని సందేశాన్ని పంపారు. హజ్రత్ ఉమర్ రజి ఎంతో సాధారణముగా సేవకులను వెంటబెట్టుకొని వంతుల వారిగా ఒంటెలపై ప్రయాణం చేస్తూ బయలు దేరి బైతుల్ ముఖద్దస్‌కు చేరుకున్నారు. అబూ ఉబైదహ్ రజి వారిని చూసి మీరు దుస్తువులను మార్చుకోండి, గుర్రంపై స్వారి చేయండి అని విన్నవించుకున్నారు. వారి విన్నపాన్ని హజ్రత్ ఉమర్ రజి అంగీకరించారు. కాని కొంత దూరం ప్రయాణం చేసిన తరువాత గుర్రంపై నుండి దిగిపోయారు. ఆపై నా దుస్తువులను, నా ఒంటెను నా వద్దకు తీసుకరండి అని ఆదేశించి గత వైభవముగానే ప్రవేశించగా, బత్రీక్ వంటి వారు భయంతో వణికిపోతూ తాళం చెవులు వారి ముందు పడేశారు. ఆపై ఇంతగొప్ప సేనాధిపతిని మేము ఎదురించలేమని కూడ సమాధానం ఇచ్చారు. (హఖాయిఖుల్ ఫుర్ఖాన్ సంపుటి 2, పుట 174) హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి పై విధముగానే తెల్పినారు.

ఈ ఆంశంను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: యరోషలంలో ఒక మస్జిద్ ఉన్నది. మనం ఖానా కాబాను చూసినంతగా యూదులు కూడ ఆ ప్రాంతంను అంతే పవిత్రముగా, పావనమైనదనగా భావిస్తుంటారు. ముసల్మానుల కాలంలో యురోషలం జయించ బడినప్పుడు హజ్రత్ ఉమర్ రజి ఆ మస్జిద్‌లోకి చేరుకొని నమాజ్ చదివినచో బాగుండునని క్రైస్తవులు కోరుకున్నారు. కాని హజ్రత్ ఉమర్ రజి ఈ కారణాన్ని చూపి తరువాత ముసల్మానులు ఎక్కడ తమ మస్జిద్‌గా ఆధీనపర్చుకుంటారో అనే భయంతో వారు రజి మస్జిద్ బయటికి వెళ్ళి నమాజ్‌ను చదువుకున్నారు. (ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 11, పుట 437, జుమా ప్రసంగం జులై 27, 1928 డెల్హౌజి )

మరల హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజి ఇలా వ్రాసారు: హజ్రత్ ఉమర్ రజి కాలంలో ఫలస్తీన్ జయించబడింది. కావున హజ్రత్ ఉమర్ రజి యురోషలం పర్యటనకు వెళ్ళారు. వారు యురోషలం చేరుకోగా క్రైస్తవులు నగరం బయటికి వచ్చి నగరపు తాళం చెవులను వారికి అప్పగించారు. ఆపై ఇలా విన్నవించుకున్నారు. ఇక నుండి మీరే మా చక్రవర్తులు. మీరు మస్జిద్‌లోకి ప్రవేశించి రెండు రకాతుల నఫిల్ నమాజ్‌లను చదవండి. ఫలితముగా మీకు మరియు మాకు పవిత్రమైన ఈ మస్జిద్‌లో నమాజ్ చదివాము అనే సంతృప్తి మీకు కల్గుతుంది అని అన్నారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి వారికి " నేను మీ మస్జిద్‌లో నమాజ్‌ను చదవలేను. ఎందుకనగా నేను ముసల్మానులకు ఖలీఫాను. రేపటి రోజులలో ఇది మా పవిత్రమైన మస్జిద్ కావున మేము దీనిని ఆధీనపర్చుకుంటాము అని ఈ ముసల్మానులు మీ నుండి ఈ మస్జిద్‌ను వశపర్చుకోవచ్చును. అందుకే నేను బయటికి వెళ్ళి నమాజ్ చదువుకుంటాను కాని, మీ మస్జిద్‌లో చదవను" అని సమాధానం ఇచ్చారు.

(తఫ్సీరే కబీర్ సంపుటి 5, పుట 573).

మొత్తానికి హిజ్రి 17వ సంవత్సరంలో రోమన్ సైన్యం తమ వంతుగా చివరి ప్రయత్నం చేసింది. ఆ ప్రయత్నం వలన ముసల్మానులకు సిరియా దేశం మొత్తం ఆధీనమైనది. ఇస్లామీయ విజయాలు రోజురోజుకు పెరిగిపోసాగాయి. కావున ఇస్లామీయ సామ్రాజ్యపు సరిహద్దులు కూడ పెరిగి పోసాగాయి. ఏదో ఒక రోజు తమ దేశాన్ని కూడ ముసల్మానులు జయిస్తారనే భయం చుట్టు ప్రక్కల ఉన్నటువంటి రాజ్యాల వారికి కల్గసాగింది. కావున ఈ క్రమంలోనే సిరియా మరియు ఇరాక్‌ల మధ్యలో ఉన్నటు వంటి దీవుల ప్రజలు యజ్‌దజర్ రాయే ప్రాంతానికి పారిపోయిన తల దాచుకున్న తరువాత యజ్‌దజర్ సహాయంపట్ల పూర్తిగా నిరాశ చెంది, హర్కిల్‌కు ఈ విధముగా లేఖ వ్రాసారు. ఒకవేళ మీరు ముసల్మానులతో యుద్ధం చేసి, వారిని మా చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి పంపించి వేయుటకు సముద్ర మార్గం గుండా సైనికులను పంపించినచో తాము పూర్తి స్థాయిలో వారికి సహాయ సహకారాలను అందిస్తాము. హర్కిల్ ఈ లేఖపై చాలా లోతుగా ఆలోచించి చూశాడు. ఎటువైపు చూసిన ఈ ప్రయత్నంలో అతనికి ఎలాంటి నష్టము కనిపించలేదు. కాని మౌనంగానే ఉండిపోయాడు. అందువలన దీవుల ప్రజలు హర్కిల్‌కు మరల లేఖ వ్రాసారు. ఫలితముగా వారి సంకల్పంలో ఎలాంటి కపటం లేదని గ్రహించాడు. అంతేగాకా ఆ దీవులలో ఉన్నటు వంటి అనేక మంది అరబ్ క్రైస్తవులు తమ క్రైస్తవ ధర్మముపై ఎంతో పటిష్టముగా ఉన్నారు. ఆ ధర్మము కోసం వారు పోరాడుతూ మరణించడాన్నే గౌరవముగా భావించసాగారని కూడ అర్థం చేసుకున్నాడు. పైగా స్వయముగా హర్కిల్ కూడ ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం నుండి యుద్ధాలకు దూరంగా ఉన్నాడు. కావున అతని హృదయంలో భయం అనేది తొలిగిపోయింది. అంతేగాకా సరిహద్దు ప్రాంతాలు చాలా కట్టుదిట్టముగా ఉన్నాయని, అవి ముసల్మానుల దాడులను ఎదుర్కొంటాయని , వారి యుద్ధ నౌకలు కూడ సిద్ధముగానే ఉన్నాయని, ముసల్మానులు సముద్రం పట్ల, సముద్రంలో నుండి వచ్చే ప్రతి దానికి భయపడుతారనే విషయం కూడ అతనికకి తెలుసు. ఇలాంటి వాటి వలన అతని సంకల్పం కూడ గట్టిపడింది. కావున అతడు దీవుల ప్రజల నుండి సహాయంను పొందాలని ఆశించాడు. ఈ క్రమంలోనే వారి వైపు ఒక లేఖ వ్రాసి అక్కడి తెగలవారిని యుద్ధానికి పురిగొలిపాడు. వారికి ధైర్యాన్ని కల్పించాడు. ఆపై సముద్ర మార్గం ద్వారా సైన్యాపు నౌకలను, ఆయుధాలను ఇస్కిందరియా నుండి ఇంతాకియాకు చేర్చాలని ఆదేశించారు. హర్కిల్ లేఖ అందడంతోనే ఆయా దీవుల వారు 30 వేల సైన్యాన్ని తీసుకొని దీవుల నుండి హమస్ వైపు బయలు దేరినారు.

హజ్రత్ అబూ ఉబైదహ్ రజికు ఈ చర్యలన్నింటిని గూర్చిన సమాచారం అందినది. కావున వారు హజ్రత్ ఖాలిద్ రజితో సలహా తీసుకోవడం వారిని ఖన్సరీన్ నుండి పిలిపించారు. ఆ ఇరువురు సేనాధిపతులు చేసిన తీర్మాణమేమనగా, శత్రువులను ఎదురించుటకు మొత్తం ఇస్లామీయ సైన్యాన్ని ఉత్తర సిరియాలో ఏకం చెయ్యాలి. ఆపై ఇంతాకియా, హమాత్, హలబ్ మరియు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి సైనిక పటాలముల నుండి సైన్యాన్ని హమస్‌లో ఏకం చేశారు. మరోవైపు దేశం మొత్తం హర్కిల్ సైన్యం సముద్ర మార్గం ద్వారా వస్తుందని, దీవులకు చెందిన తెగల వారు కూడ యుద్ధం చేయడం కోసం హమస్‌కు వస్తున్నారనే విషయం తెలిసి పోయింది. అందుకే ప్రతి ఒక్కరు తమ మెడను ఎత్తి ఖైసర్ మరియు అతని మిత్రపక్షాలు చేస్తున్న ఈ అధునాతమైన దాడులను ముసల్మానులు ఎలా ఎదుర్కొగలరని ఒకరు మరొకరిని ప్రశ్నించుకోసాగారు. హర్కిల్ పడవలు ఇంతాకీయా చేరుకోగానే సైన్యం కోసం నగర ద్వారాలు తెరుచుకున్నాయి. ప్రజలు ముసల్మానుల పట్ల తిరుగుబాటు మొదలు పెట్టారు. ఉత్తర సిరియాలో ముమ్మరముగా తిరుగుబాటు చర్యలను

ఎగిసిపడసాగాయి. హజ్రత్ అబూ ఉబైదహ్ తమను తాము హమస్‌లో బంధించబడినట్లుగా భావించుకోసాగారు. తిరుగుబాటు దారులు నలువైపుల నుండి చుట్టుముట్టారు. శత్రువులు సముద్ర మార్గం ద్వారా, భూమార్గం ద్వారా ముందుకు రావడాన్ని చూశారు. కావున వారు తమ మిత్రులందరిని ఏకం చేసి వారితో ఇలా అన్నారు. నేను అమీరుల్ మోమినీన్ సన్నిధికి ఒక లేఖ పంపాను. అందులో ఇక్కడి సంక్లిష్ట పరిస్థితులను గూర్చి వివరముగా తెలుపుచూ సైనిక సహాయంను అడిగాను. ఆపై ముసల్మానులు మైదానంలోకి వెళ్ళి శత్రువులతో యుద్ధం చేయాలా? లేకా మదీనా నుండి సహాయక సైన్యం వచ్చేంత వరకు కోటలో ఉండి యుద్ధం చేయాలా? అని సలహాను కూడ యాచించాను అని తెలిపారు. కేవలం ఖాలిద్ బిన్ వలీద్ ఒక్కరే బయటికి వెళ్ళి యుద్ధం చేద్దాం అని సలహా ఇచ్చారు. మిగిలిన సేనాధిపతులందరు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి సలహాకు భిన్నముగా కోటలో ఉండే యుద్ధం చేద్దాం అని సలహాలు ఇచ్చారు. కావున సైన్యాన్ని సిద్ధం చేస్తూ, క్రమబద్దీకరించి మిత్రుల ఇచ్చిన అభిప్రాయాలను కూడ ఖిలాఫత్ ఆస్థానంలోకి వ్రాసి పంపించారు.

కాని హజ్రత్ ఉమర్ రజి ఈ పరిస్థితిని ముందుగానే అంచాన వేశారు. ఒకవేళ ఇరాక్ మరియు సిరియాలో ఉన్నటు వంటి ఇస్లామీయ సైన్యానికి ఇలాంటి ఏదైన సంక్లిష్ట పరిస్థితి ఎదురైనచో ఇస్లామీయ విజయాలు ప్రభావితం చెందుతాయని, ఫలితముగా వారి ఖిలాఫత్ కాలం కూడ సమస్యలలో చిక్కుకుంటుందని అనగా ఖిలాఫత్ మొదటి రోజులలో ఉన్న పరిస్థితులే మరల ఉత్పన్నమవుతాయని భావించి హజ్రత్ ఉమర్ రజి బస్రా మరియు కూఫా నగరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆపై ఆ రెండు నగరాలలో ఇస్లామీయ సైనిక పటాలములను రిజర్వు చేసి ఉంచారు. ఆ నగరాలలో ఎలాంటి ముస్లిమేతర జనజీవనమే లేదు. ఇవియే గాకుండా మరో 7 నగరాలలో 4వేల చొప్పున అశ్వదళ సైన్యాన్ని ఎల్లవేళల సిద్ధముగా ఉంచారు. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితులలో సమస్యలను ఎదురించడం కోసం ఆ సైన్యం ఎల్లప్పుడు సిద్ధముగా ఉండేది. మొత్తానికి హజ్రత్ అబూ ఉబైదహ్ రజి లేఖ హజ్రత్ ఉమర్ రజికు చేరగానే వారు దానిని చదివి అక్కడి సంక్లిష్ట పరిస్థితులను అర్థం చేసుకొని ఇలా అన్నారు. ముసల్మానుల ఈ గొప్ప సేనాధిపతి చాలా పెద్ద సమస్యలో చిక్కుకున్నాడు. ఆపై వెంటనే హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్‌కు ఈ లేఖ అందిన వెంటనే ఖఅఖఅ బిన్ అమర్ నాయకత్వంలో కొంత సైన్యాన్ని హమస్‌కు పంపించమని ఆదేశాలు జారి చేశారు. అబూ ఉబైదహ్ అక్కడ ముట్టడి చేయబడ్డారు. ఎంత త్వరగా వీలుంటే అంత త్వరగా సైన్యం వారి వద్దకు చేరుకోవాలి. హజ్రత్ సఅద్ ఆ రోజే అమీరుల్ మోమినీన్ ఆదేశాన్ని శిరసా వహించారు. ఖఅఖఅ నాయకత్వంలో అనుభజ్ఞులైన 4వేల సైన్యం వెంటనే సిద్దమై కూఫా నుండి హమస్‌కు బయలు దేరినది. పరిస్థితి ఎంత జటిలముగా మారిపోయిందనగా, ఖఅఖఅ యొక్క 4వేల సైన్యం శత్రువులను ఎదురించుటకు సరిపోని స్థితి. ఎందుకనగా దీవుల నుండే హమస్‌కు వస్తున్నటు వంటి సైన్యం 30వేలకు పై ఉన్నది. సముద్ర మార్గం ద్వారా అంతాకియా చేరుకున్న హర్కిల్ సైన్యం వేరుగా ఉన్నది.

ముసల్మానులు సిరియాలో ఉన్న ప్రతిఒక్కరితో పోరాడుతున్న విషయం హజ్రత్ ఉమర్ రజికు తెలుసు. ఒకవేళ వారు ఆయా ప్రాంతాలను వీడి అందరు హమస్‌కు చేరుకున్నచో సిరియాలోని పాలన వ్యవస్థ మొత్తం చిన్నా భిన్నమైపోతుంది. అందుకే వారు ఖఅఖఅకు కూఫా నుండి హమస్‌కు బయలుదేరని ఆదేశించిన వెంటనే మరొక ఆదేశాన్ని జారి చేశారు. ఆ ఆదేశం వారి దూరదృష్టికి, యుద్ధ వ్యూహానికి నిదర్శనంగా నిలుస్తుంది. దీవుల ప్రజలు అంత సహసానికి ఒడిగట్టడానికి గల కారణమేమనగా, వారి ప్రాంతాలు వారి తెగలు ఇస్లామీయ దాడుల నుండి సురక్షితముగా ఉండడం. కావున వారి నగరాలపై దాడులు చేసినచో ఈ తెగల వారు వెనుదిరిగి పోతారని, అబూ ఉబైదహ్ మరియు వారి సైన్యంపై ఒత్తిడి తగ్గుతుంది అని భావించారు. అందుకే హజ్రత్ ఉమర్ రజి సఅద్ బిన్ అబీ వఖాస్ రజికు సొహైల్ బిన్ అద్ది నాయకత్వంలో ఒక సైన్యాన్ని దీవులలో ఉన్నటు వంటి రఖా నగరంపై దాడి చేయాడం కోసం పంపుమని ఆదేశించారు. ఆ దీవుల ప్రజలే రోమన్ సైన్యాన్ని దాడులు చేయమని రెచ్చగొట్టారు. వారి కంటే ముందు కూడ ఖర్‌ఖీసియా ప్రజలు ఇలాంటి ప్రయత్నాలే చేశారు. రెండవ సైన్యాన్ని అబ్దుల్లాహ్ బిన్ ఉత్బాన్ నాయకత్వంలో నసీబైన్ వైపు పంపించమని కూడ ఆదేశించారు. అక్కడి ప్రజలు కూడ ఖర్‌ఖీసియా ప్రజలను దాడులు చేయమని రెచ్చగొట్టారు. ఆ తరువాత దీవుల రాజధాని అయినా హరాన్‌పై ఆ తరువాత రూహాపై దాడి చేసి అక్కడి నుండి శత్రువులను పారద్రోలండి అని ఆదేశించారు. హరాన్ మరియు రూహాలకు చేరుకొని అక్కడి నుండి శత్రువులను వెలివేయండి అని ఆదేశించారు. ఇక మూడవ సైన్యంను వలీద్ బిన్ ఉఖ్బా నాయకత్వంలో దీవులకు చెందిన అరబ్ క్రైస్తవ తెగలైన రబీఅ మరియూ తనూఖ్‌ల వైపు పంపించమని ఆదేశించారు. అయాజ్ బిన్ ఘనమ్‌ను ఆ దీవుల ప్రజలతో పోరాడడం కోసం పంపించమని ఆదేశించారు. ఒకవేళ యుద్ధం ప్రారంభమైనచో మిగిలిన సేనాధిపతులందరు అయాజ్ బిన్ ఘనమ్ నాయకత్వంలో యుద్ధం చేస్తారు. మొత్తానికి ఈ సేనాధిపతులందరు వారి వారి సైన్యంతో దీవుల వైపు బయలు దేరగానే, దీవుల ప్రజలు హమస్ ముట్టడిని వీడి తమ నగరాలను కాపాడుకోవడం కోసం వెనుదిరిగాయి. ఇది హజ్రత్ ఉమర్ రజి ఫాలసీ యొక్క స్టేటజి. విజ్ఞతతో కూడిన వ్యూహం. అనగా ఇస్లామీయ సైన్యాన్ని ఒకచోట జమా చేసి యుద్ధం చేయించడానికి బదులు, ఏయో ఏయో ప్రాంతాల నుండి ముసల్మానులకు వ్యతిరేకముగా సైన్యం బయలు దేరిందో, ఆయా ప్రాంతాలపై దాడి చేయడానికి స్యైనాన్ని విడదీసి పంపించారు. ఫలితముగా వారు తమ ప్రాంతాలపైనే ముసల్మానులు దాడి చేస్తున్నారని తెలసుకొని ముట్టడిని వీడి తమ ప్రాంతాలను కాపాడుకోవడం కోసం వెనుదిరిగి పోయాయి. కాని హజ్రత్ ఉమర్ రజి అంతటితోనే ఆగకుండా మరోక వ్యూహానికి తెరతీశారు. అదేమనగా పదే పదే ఓటమికి గురి అవుచున్నా కూడ హర్కిల్ సముద్ర మార్గం ద్వారా సైన్యాన్ని పంపించాడు. అందుకు గల కారణం అతడికి తన సైన్యంపై చాలా గట్టి నమ్మకం ఉన్నది. వారు ఎంతో వీరోచితముగా ముసల్మానులను ఎదురించగలరనే ఆలోచనలో ఉన్నాడు. ఇందుకు గట్టి నిదర్శనమేమనగా, ఇస్కిందరియా నుండి బయలు దేరిన సముద్ర సైన్యానికి సేనాధిపతిగా తన కుమారుడైన ఖస్తంతీన్‌ను నియమించాడు.

హజ్రత్ ఉమర్ రజి వ్యూహానికి అనుగుణముగానే ఖఅఖఅ తన 4వేల అశ్వదళ సైన్యాన్ని తీసుకొని హమస్‌కు బయలు దేరినారు. ఆపై సోహల్ బిన్ అద్ది, అబ్దుల్లాహ్ బిన్ ఉత్బాన్, వలీద్ బిన్ ఉఖ్బా, అయాజ్ బిన్ ఘనమ్ ఉత్తర దీవులకు చెందిన వివిధ నగరాలపై యుద్ధం ప్రకటించారు. స్వయముగా హజ్రత్ ఉమర్ రజి కూడ హమస్ యుద్ధంలో పాల్గొనడం కోసం బయలు దేరి త్వరగా జాబియాకు చేరుకున్నారు. దీవుల ప్రజలు హమస్‌ను ముట్టడి చేయడానికి రోమన్‌లకు సహాయాన్ని అందించారు. వారికి ఇరాక్ నుండి ఇస్లామీయ సైన్యపు రాకను గూర్చి తెలిసింది. కాని ఆ సైన్యం దీవులపై దాడి చేస్తుందా లేదా హమస్‌లో ఉన్న ఇస్లామీయ సైన్యానికి సహాయంగా వస్తుందా వారికి అర్థం కాలేదు. అయినా కూడ వారు తమ సోదరులను కాపాడుకోవడం కోసం రోమన్‌లకు సహకరించడంను వీడి తిరిగి వెళ్ళిపోయారు.

ఒకరోజు అబూ ఉబైదహ్ రజి నిద్ర నుండి లేచి చూడగా, దీవుల నుండి సైన్యం వెనుదిరిగి పోయిందని తెలిసింది. తమ స్వంత నగరాలకు వెళ్ళిపోయిందని తెలిసింది. ఇక వారి ముందు కేవలం హర్కిల్ సైన్యం ఒక్కటే ఉన్నది. కావున వారు తమ సేనాధిపతులందరిని పిలిపించారు. ఆపై రోమన్‌లను ఎదుర్కొవడానికి యుద్ధ మైదానానికి వెళ్ళుటకు సిద్ధముగా ఉండాలని సలహా ఇచ్చారు. అందుకు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి చాలా సంతోషించారు. ఆపై రోమన్‌లు మరేదైన క్రొత్త ఎత్తుగడలను వేయకముందే వెంటనే వారిపై దాడులు చేయాలని కూడ సలహా ఇచ్చారు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి సైన్యం ముందు ఉత్సాహభరిత ప్రసంగాన్ని చేశారు. ఓ ముసల్మానులారా! ఈ రోజు నిలకడగా యుద్ధం చేసినచో ప్రాణాలతో ఉన్నవారికి ఈ దేశం మరియు ఈ దేశ సంపద లభిస్తుంది. ఒకవేళ మృతి చెందినచో వారికి అమరత్వపు సంపద లభిస్తుంది. నేను ఇచ్చునట్టి సాక్ష్యమేమనగా, ఒక వ్యక్తి అన్యారాధరహిత స్థితిలో మృతి చెందినచో అతనికి తప్పకుండా స్వర్గం లభిస్తుందని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినారు. ఒక వైపు సైన్యం యుద్ధం చేయడానికి ఎప్పటి నుండో ఉత్సాహంతో ఉన్నది. ఆపై అబూ ఉబైదహ్ రజి ప్రసంగం వారిని ఇంకా రెచ్చగొట్టునట్లు చేసింది. కావున వెంటనే అందరు ఆయుధాలను చేతపట్టినారు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి సైన్యం మధ్యలో, హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ కుడి వైపు, హజ్రత్ అబ్బాస్ రజి ఎడమవైపు భాగపు సైన్యానికి నాయకత్వం వహించారు. ఇరు పక్షాల మధ్య భీకర యుద్ధం ప్రారంభమైనది. కొంత సమయంలోనే ముసల్మానులతో పోరాడుచున్న రోమన్ సైన్యం పట్టును కోల్పోయింది. ఓటమిని చవి చూసింది. ఖఅఖఅ బిన్ అమర్ తన సైన్యాన్ని తీసుకొని కూఫా నుండి హమస్ చేరుకోవడానికి మూడు రోజుల ముందే యుద్ధం ముగిసిపోయింది. రెండవ వైపు హజ్రత్ ఉమర్ రజి సిరియా మార్గం ద్వారా జాబియా వరకు చేరుకున్నారు. అప్పటికే హజ్రత్ అబూ ఉబైదహ్ రజి రాయబారి హజ్రత్ ఉమర్ రజికు కలసి, ఖఅఖఅ హమస్‌కు చేరుకోవడానికి మూడు రోజుల ముందే అల్లాహ్ తాలా ముసల్మానులకు రోమన్‌లపై విజయాన్ని అందించడాని తెలుపుచూ, ఈ క్రమంలో హజ్రత్ ఖఅఖఅకు యుద్ధ సంపదలో నుండి భాగాన్ని ఇవ్వాలా? వద్దా? అని అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. హజ్రత్ ఉమర్ రజి ముందుగా సంతృప్తి కరమైన శ్వాసను తీసుకున్నారు. ఆపై ఈ సమాచారం తెలుసుకున్న తరువాత ఒక హమస్ వైపు ప్రయాణం చేయడం కూడ వృధాగానే భావించారు. అక్కడి నుండే న్యాసవంతులకే న్యాసవంతుడైన హజ్రత్ అబూ ఉబైదహ్ రజికు ఒక లేఖ వ్రాసారు.

ఆ లేఖలో కూఫా సైనికులకు కూడ యుద్ధ సంపదలో భాగాన్ని ఇవ్వండని, ఎందుకనగా వారి రాకను తెలుసుకున్న తరువాతయే శత్రువుల గుండెల్లో భయం ప్రారంభమైనదని, అందువలనే వారు ఓడిపోయారని తెలిపారు. ఆపై అల్లాహ్ కూఫా వారికి ప్రతిఫలమును అందించుగాకా! అని దుఆ చేస్తూ, వారు తమ ప్రాంతాలను కాపాడుకుంటూ ఇతర ప్రాంతాల వారికి సహాయాన్ని అందిస్తుంటారని వారిని కొనియాడారు. ఆ తరువాత వారు రజి అక్కడి నుండి మదీనాకు తిరిగి వెళ్ళిపోయారు. ఈ ఓటమి తరువాత ఖైసర్ ఎంతగా దిగ్భ్రాంతికి గురైనాడనగా, అతడు మరల ఎన్నడు కూడ సిరియా వైపు కన్ను ఎత్తి చూడలేదు. మరోవైపు తిరుగుబాటు దారులకు రోమన్ సైన్యం వచ్చిన నౌకలలోనే తిరిగి వెళ్ళిపోయారని తెలియగానే వారి తిరుగుబాటు అక్కడిక్కడే చచ్చిపోయింది. ఈ విజయం సాధించిన మూడు సంవత్సరాలకు అనగా హిజ్రి 20వ సంవత్సరం మరియు 641వ క్రీ, శ లో హర్కిల్ మృతి చెందాడు. (సయ్యదినా హజ్రత్ ఉమర్ ఫారూఖే ఆజం రజి, హైకల్, అనువాదం హబీబ్ అష్అర్ పుట 384-390, 590, ఇస్లామీ కుతుబ్ ఖానా ఉర్దూ బాజార్ లాహెూర్) (సీరత్ అమీరుల్ మోమినీన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రచయిత సేలాబి పుట 750-752, అల్ ఫారూఖ్ ట్రస్ట్ ఖాన్ ఘడ్ జిల్లా ముజఫ్ఫర్ ఘడ్ పాకిస్తాన్) ( అల్ ఫారూఖ్ షుబ్లీ నుఅమాని పుట 134-136, దారుల్ ఇషాఅత్ కరాచి 1991).

మొత్తానికి ఈ ప్రస్తావన ఇక ముందుకూడ కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్.

ఇప్పుడు నేను కొందరు మృతులను గూర్చి ప్రస్తావించెదను. వారిలో మొదటి ప్రస్తావన గౌ॥ చౌద్రీ సయీద్ అహ్మద్ లఖన్ గారిది. వీరు రిటైర్డ్ స్టేషన్ మాస్టర్. ప్రస్తుతం కెనడాలో నివాసం ఉంటున్నారు. 86 సంవత్సరాల వయస్సులో వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.

వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి స్సలాం గారి అనుచరులైన హజ్రత్ చౌద్రీ సికిందర్ అలీ మరియు హజ్రత్ గుజర్ బీబీ గార్లకుమారుని కొడుకు. హజ్రత్ చౌద్రీ సికిందర్ అలీ రజియల్లాహ్ తాలా అన్హు గారు మార్చి 30, 1902లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేతిపై బైఅత్ చేశారు. ఆపై 1904 నుండి 1928 వరకు మదర్సా తాలీముల్ ఇస్లాంలో బోధన బాధ్యతలను నెరవేర్చు భాగ్యమును పొందారు. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నియమించిన ప్రారంభకాలపు ఉపాధ్యాయులుగా పనిచేశారు. వారి మనుమడే ఈ చౌద్రీ సయీద్ గారు. ఈ చౌద్రీ సయీద్ గారు కూడ అవకాశాన్ని అందిపుచ్చుకొని అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ధార్మిక సేవలు అందించే భాగ్యాన్ని పొందారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్ కూడ చేశారు. వారి జ్ఞాపకార్థంగా వారి శ్రీమతితో పాటు 6గురు కుమారులు మరియు 3 గురు కుమార్తెలు ఉన్నారు. వారి మంచి పెంపకం వలన వారి పిల్లలందరు ఏదో విధముగా జమాఅత్‌కు సేవలందించు భాగ్యమును పొందుచున్నారు. వారి ఒక కుమారుడు ఫహీం అహ్మద్ లఖన్ మురబ్బి సిల్‌సిలాగా కెన్యాలో జమాఅత్‌కు సేవలందించు భాగ్యమును పొందుచున్నారు. సుదూర ప్రాంతంలో ఉన్నందున వారు తమ తండ్రి జనాజ నమాజ్‌లో పాల్గొనలేక పోయారు. అల్లాహ్ తాలా వారికి సహనంను, ఓర్పును ప్రసాధించు గాకా!. పైగా ఈ మృతుని పట్ల కూడ అల్లాహ్ తాలా కరుణాతత్వంతో వ్యవహరించుగాకా!, వారి స్థాయిని పెంచుగాకా!. ఈ మృతులు చాలా ధార్మిక పౌరుషాన్ని కల్గియున్న మానవులు. విద్యార్థి దశలోనే అనగా 1953లో సమందర్ నగరపు హైస్కూల్‌లో మజ్లిస్ ఎహ్‌రార్ తెగ వారు నిర్వహించిన జల్సాలో వీరు కూడ అహ్మదీయేతర విద్యార్థులతో పాటు అక్కడే ఉన్నారు. ఆ జల్సాలో అతాఉల్లాహ్ షా బుఖారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను గూర్చి అసభ్యకర పదాలను పలికినప్పుడు, తప్పుడు ఆరోపణలు చేసినప్పుడు వెంటనే వారు నిలబడి, ఆ మౌల్వీని రెచ్చగొట్టారు. పైగా అతని ఉపన్యాసం మధ్యలోనే అతని ఉద్దేశించి నీవు అబద్దాలు పలుకుచున్నావు అని అతని నోటిని మూయించారు. అందుకు ఆ మౌల్వీ ఈ మిర్జాయిని పట్టుకొని కొట్టండి అని సభలోనే అన్నాడు. ఆ సమయంలో వారిని చాలా అధికముగా కొట్టారు. కాని ఆ సమయంలో సభలో ఉరుకులు పరుగులు కొనసాగాయి. ఫలితముగా సభ ఆగిపోయింది. ఎల్లప్పుడు వీరు తమ సంతానానికి అహ్మదియ్యత్ విషయంలో ఎవరికి భయపడకూడదు, ఎవరికి లొంగకూడదని హితోపదేశం చేసేవారు.

రెండవ ప్రస్తావన గౌ॥ ముహమ్మద్ షహాబుద్దీన్ బంగ్లాదేశ్ జాతీయ ఉప అధ్యక్షుల గారిది. వీరు జులై 12వ తేదిన మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు 18 సంవత్సరాల వయస్సులోనే అనగా 1964లో ఒక స్వప్నాని చూసి అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. మృతులు వసియ్యత్‌ను ప్రారంభ దశలోనే చేశారు. అనేక రకాల మంచి గుణాలు వీరిలో ఉన్నాయి. ఖిలాఫత్ పట్ల ఎంతో అభిమానం, విశ్వాసవంతులు, న్యాసవంతులు, మౌన స్వభావం గలవారు. జమాఅత్ మరియు జమాఅత్ వ్యవస్థ అభ్యున్నతికి ఎల్లప్పుడు కృషి చేసేవారు. తమ మృతి కంటే ముందే వసియ్యత్ మరియు ఇతరాత్ర చందాలన్నింటిని పూర్తిగా చెల్లించారు. వీరి కుమారుడైన శంషొద్దీన్ అహ్మద్ మఅసూమ్ గారు మురబ్బిగా సేవలందిస్తున్నారు. మృతుని జ్ఞాపకార్థం 4గురు కుమారులతో పాటు ముగ్గురు కుమార్తేలు ఉన్నారు. మృతులు తమ పిన్నాన్న ప్రచార కార్యక్రమాన్ని చూసి ముగ్ధులై అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. తమ కుటుంబంలో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. ఎంతో సహనం, ఓర్పు, నిలకడతో 1963లో కొన్ని నెలల వరకు అన్ని రకాల వ్యతిరేకతలను ఎదుర్కొన్నారు. ఆ తరువాత ఇల్లు, వాకిలిని వీడి ముందుగా బ్రాహ్మన్‌బడియా ఆ తరువాత ఢాకాకు చేరుకొని నివసించ సాగారు. తరువాత వారి వివాహం ఒక పురాతన అహ్మదియ్య యువతితో జరిగింది. వీరి మరొక విశిష్టత ఏమిటనగా ప్రతీది పొదుపుగా వాడుకోవడం. ఉన్నదానితోనే సంతృప్తిగా జీవించడం, సహనంను పాటించడం, కృతజ్ఞతతో నడుచుకోవడం వంటివి వారికి బాగా తెలుసు. వారి న్యాసబద్ధతను చూసి ఒక అహ్మదీయేతర వ్యాపారి కూడ వారికి ఎంతోగానో గౌరవించేవాడు. అందరు వారిని చాల మంచివారని, మంచి వ్యాపారాస్తుడని గుర్తించేవారు. అల్లాహ్ తాలా మృతుని పట్ల కూడ కరుణా దృక్పతంతో వ్యవహరించును గాకా!.

ప్రస్తావించబడు మరొక జనాజ గౌ॥ రావుల్ అబ్దుల్లాహ్ అర్జెంటినా గారిది. వీరు అర్జెంటినా వాస్తవ్యులే. సెప్టెంబర్ 6వ తేదిన మృతిచెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అక్కడి మురబ్బి గారు ఈ విధముగా వ్రాస్తున్నారు. అర్జెంటినాలోని ప్రారంభ అహ్మదీయులలో వీరు ఒకరు. అర్జెంటినా జమాఅత్ పూర్తిగా నూతన జమాఅత్. కొన్ని సంవత్సరాల క్రితమే ఇక్కడ అహ్మదియ్యత్ స్థాపించబడింది. అహ్మదియ్య జమాఅత్‌తో వారికి 2018లో నిర్వహించిన ఒక బుక్ ఫేయర్ ద్వారా పరిచయం ఏర్పడింది. ఆ తరువాత వారు జమాఅత్‌తో సంప్రదింపులు జరుపుచున్న తరుణంలో వారి అహ్మదీయేతర మిత్రులు వారికి జమాఅత్ పట్ల విముఖతను కల్గునట్లు చేశారు. అయినా కూడా వారు జమాఅత్ కార్యక్రమాలలో పాల్గొనేవారు. వారి మిత్రులు చేసిన పనికి వారిలో కొన్ని అనుమానములు కూడ కల్గినాయి. వాటిని దూరం చేసుకోవడం కోసం వారు జల్సా సాలాన యు.కేలో పాల్గొన్నారు. తమ స్వంత ఖర్చులతో జల్సాలో పాల్గొన్నారు. జల్సాలో నాతో పరిచయం జరిగింది. ఆ పరిచయం తరువాత వారి అనుమానాలన్నియు దూరమైపోయాయి. స్వచ్ఛమైన మనస్సతత్వం వారిలో ఏర్పడింది. ఆ తరువాత వారు బైఅత్ చేశారు. బైఅత్ కంటే పూర్వమే వీరు అహ్మదీయులు. ప్రజలకు అహ్మదియ్యత్‌ను గూర్చి ప్రచారం చేసేవారు. కాని సాంప్రదాయ బద్ధమైన బైఅత్‌ను మాత్రం వారు జల్సాలోనే చేశారు. తమ కుటుంబంలో వీరు ఒక్కరే అహ్మదీయ్య ముసల్మానులు. వారి మిత్రులు వారిని చివరి క్షణాల వరకు జమాఅత్ నుండి దూరం చేయడానికి అన్ని విధాలుగా ప్రయత్నించారు. అయినా కూడ వారు ఎంతో నిలకడగా జమఅత్‌లో స్థిరముగా ఉన్నారు. జమాఅత్ కోసం చాలా పౌరుషాన్ని కల్గియుండేవారు. ఎల్లప్పుడు తమ వారికి, ఇతరులకు తాను అహ్మదీయుడిని అనే విషయాన్ని ఎంతో గర్వముగా తెల్పుకునేవారు. జమాఅత్ కార్యక్రమాలలో ఎంతో స్వచ్ఛతతో, పూర్తి ఉత్సాహంతో పాల్గొనేవారు. అల్లాహ్ తాలా వారితో కరుణాదృక్పథంతో వ్యహరించుగాకా! వారి స్థాయిని అంతస్థులను పెంచుగాకా! వారి కుటుంబ సభ్యులకు మిత్రులకు కూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును కల్పించుగాకా! నమాజ్‌ల తరువాత నేను వీరందరి పరోక్ష జనాజ నమాజ్‌ను చదువిస్తాను.

..............ఖుత్బా సానియా............

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

## సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్‌ను అడిగిన ప్రత్యేకమైన ప్రశ్నలకు హుజూర్ గారు ఇచ్చినటు వంటి ఎంతో వివరణాత్మకమైన సమాధానాలు.

ప్రశ్న:- మహిళలు తమ ముఖాన్ని ఇంకా అంధముగా తీర్చిదిద్దుకోవడం కోసం పల్కింగ్ మరియు థ్రేడింగ్‌లు చేయించుకుంటూ శరీరంపై రకరకాల చిత్రాలను, పచ్చబొట్లను పొడిపించుకుంటారు. ఇవి సరైనవా? కాదా?.

సమాధానం:- విశ్వసించిన మహిళలు తమ శరీరాలపై చిత్రాలు వేయించుకోవడం, ముఖపై ఉన్నటు వంటి వెంట్రుకలను తీసివేయించుకోవడం, అందముగా , యవ్వనముగా కనిపించడం కోసం ముందు వరసలో ఉన్న దంతాల మధ్య ఖాళి స్థలాన్ని ఏర్పర్చుకోవడం, కృతిమ వెంట్రుకలను పెట్టించుకోవడం, దేవుడు ఇచ్చిన రూపురేఖలను మార్పించుకోవడం వంటివి చేయించుకోకూడదని అహదీస్‌లో తెల్పడం జరిగింది. ఇందుకు అనేక కారణాలు గలవు.

ఒకవేళ ఇలాంటి పనుల మరియు కృతిమ మార్పుల వలన మానవుని శరీరంలో మరియు వస్త్రాధరణలో స్త్రీ పురుషుల మధ్య దేవుడు ఏర్పాటు చేసిన వ్యత్యాసాలు కనుమరుగు అవుచున్నచో లేదా వీటి వలన అతి పెద్ద పాపముగా భావించబడే అన్యారాధనల వైపు మానవుని మనస్సు మళ్ళే అవకాశాలున్నచో ఇలాంటి పనులు చేయకూడదని వారించడం జరిగింది. హదీస్‌లలో ఎక్కడైతే ఈ పనులు చేయకూడదని వారించడం జరిగిందో అయా చోట్ల హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మరొక సంకోచాన్ని కూడ వ్యక్తపరిచారు. అదేమనగా బనీ ఇస్రాయీలకు చెందిన మహిళలు ఇలాంటి పనులు చేయడం వలనే వినాశనానికి గురైనారు. ఫలితముగా యూదులలో వ్యభిచారం వ్యాపించింది, అసంఘీక కార్యకలాపాల కేంద్రాలు వెలిసాయి. వాటికి బానిసలైన మహిళలు పురుషులను తమవైపు ఆకర్షించుకోవడానికి ఇలాంటి ఎత్తుగడలను అనుసరించేవారని కూడ అర్థం అవుతుంది. ఈ కారణం చేతనే దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ పనుల దుష్ఫలితాలను వివరించి విశ్వసించిన మహిళలు ఇలాంటివి చేయకూడదని వారించారు.

ఇవియే గాకుండా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ ఉపదేశం ఆనాటి పరిస్థితుల దృష్ట్యా బహుశా కొన్ని రోజుల వరకే పరిమితమై ఉండవచ్చును. ఎందుకనగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ప్రాంతానికి చెందిన మధ్యం తయారు చేయు ప్రజలు ఇస్లాంను స్వీకరించినప్పుడు వారు మధ్యం తయారు చేయడానికి ఉపయోగించే పాత్రలను గృహ అవసరాలకు ఉపయోగించకూడదని వారించారు. కాని తరువాత కాలంలో వారిలో ఇస్లామీయ బోధనలు లీనమైపోవడం, పటిష్టమైన ముసల్మానులుగా నడుచుకోవడం వలన తరువాత కాలంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అట్టి పాత్రలను గృహ అవసరాల కోసం ఉపయోగించుకోవచ్చునని అనుమతినిచ్చారు.

ఇస్లాం ధర్మము సంకల్పసిద్ధిపై కర్మల ప్రతిఫలమును ప్రతిపాదించినది. కావున నేటి కాలములో కూడ ఆయా పనుల వలన ఏవైన చెడు అలవాట్ల వైపు మనస్సు మళ్ళే అవకాశం ఉన్నచో లేదా ఇస్లాం ధర్మము ఏదేని స్పష్టమైన ఆదేశానికి వ్యతిరేకమవుచున్నచో అప్పుడు ఆయా పనులను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సంకోచ పరిదిలోకే పరిగణించబడుతాయి. నేడు కూడ మహిళలు గృహ మరియు పరిసరాల పరిశుభ్రతల సమయంలో వాక్సినేషన్ వంటి ఇతర సమయాలలో ఒకవేళ ముసుగును ధరించకుండా ఇతర మహిళల ముందు తమ శరీరము కనబడునట్లు వ్యవహరిస్తున్నచో అది కూడ అశ్లీల పరిధిలోకే వచ్చును. కావున అలా వ్యవహరించడానికి ఏ మాత్రం అనుమతించబడదు. బహుశా ఇలాంటి మహిళలు కూడ ఆయా హెచ్చరికలతో కూడిన పరిదిలోకే రావచ్చును. కాని ముసుగు విషయంలో గల ఇస్లామీయ ఆదేశాలను పాటిస్తూ ఒకవేళ ఏ మహిళ అయినా ఆయా పనుల ద్వారా ప్రయోజాన్ని పొందుచున్నచో అలాంటి వారి విషయంలో ఎలాంటి అభ్యంతరం ఉండదు.

(హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 2, ఫిబ్రవరి 2019 నాటి లేఖలో పై సమాధానం ఇచ్చారు. )

ప్రశ్న:- (ఒక మిత్రుడు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్‌ను ఇలా ప్రశ్నించారు.) ఒకవ్యక్తి ఒకే ప్రయాణంలో అనేక సార్లు ఉమ్రా చేయడం మంచిదా? లేదా ఒకే ఉమ్రా చేసి మిగిలిన సమయంలో ఇతర ఆరాధనలు చేయడం ఉ మంచిదా?.

సమాధానం:- ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయంను చూసినచో, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ప్రయాణంలో ఒకేసారి ఉమ్రా చేసేవారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకే ప్రయాణంలో ఒకటి కంటే ఎక్కువ సార్లు ఉమ్రా చేయకూడదని ఎక్కడ చెప్పలేదు. ఏది ఏమైన ఒకవేళ ఎవరైన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయం ప్రకారం నడుచుకోదలచినచో వారు ఒక ప్రయాణంలో ఒకే ఉమ్రా చేసి మిగితా సమయంలో ఇతర ఆరాధనలు చేసుకోవడం మంచిది. ఒకవేళ ఒకటి కంటే ఎక్కువ సార్లు ఉమ్రా చేయాలనుకున్నచో ఉమ్రాలో కూడ అల్లాహ్ తాలా గృహం చుట్టు ప్రదక్షణలు చేయడం, సఫా మరియు మర్వా అనే పర్వాతాలను అధిరోహించడం, దేవున్ని స్మరించుకోవడం, స్తుతించుకోవడం, నవాఫిల్ నమాజ్‌లు చదవడమే కావున అలా చేసిన కూడ ఎలాంటి అభ్యంతరం ఉండదు.

(హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 2, ఫిబ్రవరి 2019 నాటి లేఖలో పై సమాధానం ఇచ్చారు. )

ప్రశ్న:- ఒక వితంతువు తన వితంతు వ్యవధిలో లజ్నా ఇమాఉల్లాహ్ కార్యక్రమాలలో పాల్గొనడం, సామూహిక నమాజ్‌లను చదవడం కోసం మస్జిద్‌కు రావడం, బంధుమిత్రుల గృహాలకు వెళ్ళడం చేయవచ్చునా?. పెద్ద వయస్సు వితంతు మహిళలకు ఇలాంటి వ్యవధిని పాటించవలసిన అవసరం ఏముంది?

సమాధానం:- (అని ఒక మహిళ అడిగిన ప్రశ్నకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 2, ఫిబ్రవరి 2019 నాటి లేఖలో ఆ మహిళకు ఈ విధముగా సమాధానం ఇచ్చారు)

మీరు మీ లేఖలో విడాకుల తరువాత మరల నిఖా చేసుకొను అంశమును ఆధారము చేసుకొని వితంతువుల వ్యవధికి చెందిన ఆదేశాలను మార్చు విషయంను గూర్చి వ్రాసారు. మీరు ప్రస్తావించిన ఆధారాలు, ప్రస్తావన సరైనవి కాదు. గతంలో ఎన్నడు ఇలాంటి ఆదేశాలు జారి చేయబడలేదు. పైగా ఆయా ఆదేశాలలో ఎలాంటి మార్పులను చేసినట్లు ఆధారాలు కనిపించలేదు. పైగా మీకు ఉన్న తక్కువ అవగాహన వలన మీరు విడాకులకు చెందిన రెండు వేరు వేరు అంశాలను కలగలపి ప్రస్తావించారు.

అదే విధముగా వితంతువు వ్యవధిని సంబంధించిన అంశాల పట్ల కూడ మీకు ఇస్లామీయ బోధనల అవగాహన సరిగా లేదు. ఇస్లాం ధర్మము ఒక మహిళకు తన భర్త చనిపోయినప్పుడు 4 నెలల 10 రోజుల వరకు శోకాన్ని పాటించమని ఆదేశించింది. ఇందులో ఎలాంటి మార్పుకు అవకాశాన్ని కల్పించలేదు. పైగా ఈ ఆదేశంలో వయస్సుకు పరిదిని విధించలేదు. కావున వితంతువు ఏ వయస్సు వారైన తమ వ్యవధిని తమ ఇంట్లోనే పూర్తి చేయడానికి సాధ్యమైనంత మేరకు ప్రయత్నించాలి. ఆ సమయంలో అలంకరించుకోవడం, ఇతర కార్యక్రమాలలో పాల్గొనడం కోసం, అనవసర విషయాల కోసం ఇంట్లో నుండి బయటికి వెళ్ళడం వంటివి ఏ మాత్రం చేయకూడదు.

వితంతువులు వారి వ్యవధి కాలంలో తమ భర్త సమాధిపై దుఆ చేయడం కోసం వెళ్ళవచ్చును. కాని నిబంధన ఏమిటనగా, ఆ సమాధి వారు ఉంటున్న నగరం లేదా గ్రామంలోనే ఉండాలి. ఒకవేళ ఆ వితంతువు డాక్టర్ వద్దకు వెళ్ళవలసి వచ్చినచో వెళ్ళవచ్చును. ఇది కూడ తప్పనిసరైన పని క్రిందికే వచ్చును. అదే విధముగా ఆ వితంతువే కుటుంబానికి ఆమే పెద్ద దిక్కు అయినచో ఉధ్యోగానికి వెళ్ళవచ్చును. లేదా పిల్లలను స్కూల్‌కు తీసుకపోవడం, తీసుకరావడం వంటివి కూడ చేసుకోవచ్చును. సరుకులను తీసుకవచ్చే వారు ఎవరు లేనిచో సరుకులు తెచ్చుకోవచ్చును. ఇలాంటి పనులలో పని పూర్తికాగానే నేరుగా ఇంటికి వచ్చేయాలి. ఇంతే అవకాశాన్ని కల్పించడం జరిగింది. అంతకు మించి మరేలాంటి కార్యక్రమాలలో పాల్గొనడానికి అనుమతి లేదు. కావున ధర్మశాస్త్రములో క్రొత్త క్రొత్త విషయాలను చేర్చకూడదు, క్రొత్త క్రొత్త దురాచారాలు ప్రారంభించడానికి కూడ ఎలాంటి అనుమతి లేదు. (తదుపరి సంచికలో)

**పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు**

**ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171).**

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

**పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు**

**ముందు విశ్వసించి, తరువాత విశ్వానరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి నరియైన మార్గమును చూపడు. (నిసా: 138)**

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

## హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఆన్‌లైన్ సమావేశాలు, భేటి కార్యక్రమాలు.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన దివి 28 నవంబర్ 2020న పశ్చిమా ఆఫ్రికాకు చెందిన ఘానా దేశపు జాతీయ స్థాయి మజ్లిస్ ఆమిలా (కార్యనిర్వాహాక సమితి) కు ఎం.టి.ఏ కు చెందిన వహ్హాబ్ స్టూడియో ప్రాంగణం బుస్తానే అహ్మద్ నుండి తమ ప్రియతమ ఇమాం హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో విరూచ్వల్ సమావేశమయ్యే భాగ్యము లభించినది. అంతకు ముందు హుజూర్ అన్వర్ 2004లో తమ ఖిలాఫత్ కాలంలో మొదటి సారిగా ఘానా పర్యటనకు వెళ్ళినప్పుడు ఆ సమయంలో అక్రా నగరంలోని అహ్మదియ్యా మిషన్ యొక్క జాతీయ కేంద్రంలో జాతీయ స్థాయి కార్యనిర్వాహాక సమావేశం జరిగింది. ఈ కారణంగా చూసినచో 28 నవంబర్ 2020 నాటి రోజు ఒక ప్రత్యేకతను సంతరించుకున్న రోజు అనబడుతుంది. అనగా సుమారు 16 సంవత్సరాల తరువాత రెండవ సారి ఘానాకు చెందిన జాతీయ కార్యనిర్వాహాక సమితి సభ్యులతో సమావేశం అయ్యే భాగ్యం లభించినది.

ఈ సమావేశం 12 గంటల 18 నిమిషాలకు ప్రారంభము కాగా, సుమారు 80 నిమిషాల పాటు కొనసాగింది. సమావేశ కార్యక్రమ ప్రారంభించడానికి ముందు హుజూర్ అన్వర్ దుఆ చేయించారు. సమావేశ సమయంలో ఎంతో ప్రేమానురాగం మరియు కరుణాలతో హుజూర్ అన్వర్ ముఖము తేజోవంతముగా, చిరునవ్వుతో కనిపించసాగింది. ప్రతి కదలికలో హుజూర్ అన్వర్ ప్రేమానురాలు కనిపించసాగాయి. విలువైన సూచనలు, కనువిప్పు కల్గించు సలహాలు, సుందరమైన వాతవరణంను తలిపించ సాగింది. దుఆ తరువాత కార్యనిర్వాహక సమితి సభ్యులు ఒకరి తరువాత ఒకరుగా నిలబడి తమను తాముగా పరిచయం చేసుకున్నారు. తమ తమ శాఖలను గూర్చిన విలువైన సలహాలు, సూచనలను హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి నుండి పొందారు.

ఘానా వారి అదృష్టమేమనగా వారిలో అనేక మందిని హుజూర్ అన్వర్ గుర్తించారు. పరిచయ సమయంలో హుజూర్ అన్వర్ అట్టి అదృష్టవంతులను చూస్తూ ఎంతో ప్రేమగా వారి పట్ల ఉన్న పరిచయాన్ని గుర్తు చేసుకొంటూ వారి మనస్సుకు సంతోషాన్ని చేకూర్చారు. సభ్యులందరి మనస్సులను హత్తుకునే సమయం ఇది. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్‌కు అక్కడి అనేక ప్రాంతాలు, అనేక మందిని గూర్చి వ్యక్తిగతమైన పరిచయాలు గలవు.

గౌరవనీయులైన మౌల్వీ ముహమ్మద్ బిన్ స్వాలిహ్ గారు, అమీర్ మరియు మిష్నరి ఇంచార్జ్‌గారు, నాయబ్ అమీర్‌లతో పరిచయం అయిన తరువాత హుజూర్ అన్వర్ జమాఅత్ అహ్మదియ్య ఘానా యొక్క జనరల్ సెక్రటరి గారిని గూర్చి అడిగి తెలుసకున్నారు. ఆపై వారు తమ విధులను ఏ విధముగా ఇంకా మెరుగు పర్చుకోగలరో తెలియజేయునట్టి మార్గదర్శకాలిచ్చారు. ఆపై హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. మీరు ప్రతి రోజు రెండు గంటల సమయమైనా మిషన్ హౌజ్‌కు వచ్చి విధులను నిర్వహించినచో బాగుటుంది.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఘానాకు చెందిన జామిఅ అహ్మదియ్య ప్రిన్సిఫల్‌ను విద్యార్థులను గూర్చి, వారి సంఖ్యను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అందుకు ప్రిన్సిఫల్ గారు అంతర్జాతీయ్య జామిఅ అహ్మదియ్య ఘానాలో ప్రస్తుతం 24 దేశాలకు చెందిన 231 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా " మా షాఅ అల్లాహ్ ఇది నిజముగా అంతర్జాతీయ్య జామిఅగా నిలిచింది " అని ప్రశంసించారు.

ఈ సంవత్సరం అల్లాహ్ తాలా అనుగ్రహం వలన తహ్రీకే జదీద్ ఆర్థిక త్యాగంలో మొదట నిలిచిన 10 దేశాలలో ఘానాకు కూడ చోటు లభించినది. ఈ క్రమంలోనే జాతీయ స్థాయికి చెందిన తహ్రీకే జదీద్ సెక్రటరి తనను తాను పరిచయం చేసుకున్నప్పుడు హుజూర్ అన్వర్ జమాఅత్ అహ్మదియ్య ఘానా తహ్రీకే జదీద్ చందాలలో ప్రపంచంలోనే మొదటి 10 దేశాలలో ఒకటిగా నిలిచినందుకు అభినందనలు తెలిపారు. పైగా మార్గదర్శకాలు కూడ ఇచ్చారు.

వఖ్ఫేజదీద్ ఆర్థిక సంవత్సరం కూడ ముగింపునకు చేరుకుంటుంది. కావున హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ వఖ్ఫేజదీద్ జాతీయ సెక్రటరితో తహ్రీకే జదీద్ వలే మీరు కూడ ముందడు వేయాలని ప్రోత్సహిస్తూ ఘానా ఆఫ్రికా దేశాలలోనే మొదటి స్థానంలో నిలవాలని, ఇదే నా ఆకాంక్ష, కోరిక అని, ఘానా అహ్మదీయులందరి వరకు నా ఈ సందేశాన్ని చేర్చగలరని కూడ తెలిపారు.

ప్రియతమ నాయకులు నాయబ్ సెక్రటరి తబ్లీఘ్ గారికి ఈ విధముగా దిశా నిర్ధేశాలు చేశారు. కోవిడ్ -19 వలన సామూహికముగా ప్రచారం చేయు అవకాశం లేకున్నప్పటికి తప్పకుండా వ్యక్తిగతంగానైన ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి. నిర్వహించుటకు ప్రయత్నించాలి అని సూచించితూ ఇలా తెలిపారు:

ఈ కోవిడ్ -19 వలనే మీరందరు నాతో ఇలా ప్రత్యక్షముగా మాట్లాడగల్గుతున్నారు. నేను కూడ ఘానాకు చెందిన జాతీయ స్థాయి కార్యనిర్వాహక సమితి సభ్యులతో మాట్లాడుచున్నాను. ఈ విధముగానే మీరు కూడ నూతన మార్గాలను ప్రచారం కొరకు అన్వేషించండి. కోవిడ్ సమయంలో కూడ మనం ఏ విధముగా ప్రజల వద్దకు చేరుకోగలము?, ఏ విధముగా వారికి ప్రచారం చేయగలము? అని క్రమముగా ఒక కార్యాచరణను ఏర్పాటు చేయండి. ఆపై అందుకు అనుగుణముగా ఆచరించండి. నేను మీకు ముందుగా తెల్పినట్లుగా అనేక మార్గాలు, మాధ్యమాలు మనకు అందుబాటులో ఉన్నాయి. వాటిని ఉపయోగించుకుంటూ నేటి కాలంలో మనం మన పనులను చక్కబెట్టు కోవచ్చును.

ఘానాకు చెందిన సెక్రటరి తాలీమ్‌తో కూడ హుజూర్ అన్వర్ ప్రేమానురాగాలతో సంభాషించారు. ఆ క్రమంలోనే ఇలా అన్నారు. నేను ఘానా నుండి వస్తున్నప్పుడు మీరు నిండు యువకులు ఉన్నారు. కాని నేడు వయస్సు మల్లిన వారిలా తయారు అయ్యారు. ఆపై మరల హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. మీ వద్ద యునివర్సిటిలో చదువుకునే విద్యార్థిని విద్యార్థుల వివరాలు ఉండవలెను. అదే విధముగా సెకండ్రి స్కూల్‌కు వెళ్ళే విద్యార్థిని విద్యార్థుల వివరాలు, ప్రాథమికోన్నత పాఠశాలలకు వెళ్ళే విద్యార్థిని విద్యార్థుల వివరాలు మరియు స్కూల్ వదిలి వేసిన వారి వివరాలు కూడ మీ వద్ద ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలి. వదిలి వేయడానికి గల కారణాలు ఏమిటి?. వారు ఎందుకు విద్యను అభ్యసించడం లేదో తెలుసు కోండి. అదే విధముగా విద్యను అభ్యాసించాలనే ఆకాంక్ష ఉన్నటు వంటి విద్యార్థిని విద్యార్థుల పట్టికను తయారు చేసి, వారి పరిస్థితులు, కుటుంబ మరియు ఆర్థిక స్థోమతలను గూర్చి కూడ వివరాలు సేకరించ గలరు. ఆపై మనం అలాంటి విద్యార్థులకు ఏ విధముగా సహాయాన్ని అందించ గలము?, జమాఅత్ వారికి ఏ విధముగా సహకరించలగలదు? వంటి అన్ని రకాల సమాచారాలు ఉండాలి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ జమాఅత్ ప్రచురిస్తున్నటు వంటి "గైడెన్స్" పత్రికను గూర్చి జాతీయ ప్రచురణ సెక్రటరిని అడిగి తెలుసుకున్నారు. ఆపై ఈ విధముగా తెలిపారు. ఈ పత్రిక క్రమం తప్పకుండా ప్రచురించాలి. ఎందుకనగా అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ అహ్మదియ్య ఘానాలో ఎంతో మంది మేధావులు ఉన్నారు. అందుకు తగిన అంశాలు కూడ ఉన్నాయి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ముఖ్యకోశాధికారిని ఉద్దేశిస్తూ ఈ విధముగా సూచనలు ఇచ్చారు. ప్రతి రసీద్‌ను మీరు పరిశీలించి చూడాలి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇంటర్నల్ ఆడిటర్ గారికి ఆడిట్‌ను గూర్చి కొన్ని ముఖ్య సలహాలు సూచనలు ఇస్తూ ఇలా అన్నారు. 3 నెలలకు ఒకసారి లేదా చివరికి సంవత్సరంలో 2 సార్లు అయినా తప్పకుండా ఆడిట్ చేయాలి. (తదుపరి సంచికలో).

**హదీస్ వాఖ్యములు**

**"ఎవరైతే నాకు సలాంలు వంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లావ్హ్ తాలా నా ఆత్మను తిరిగి వంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను"**

**(అబూ దావూద్, కితాబుల్ మనాసిక్)**

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 28 oct 2021 Issue No. 43.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

## హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి పర్యటనల నివేదిక. 25 అక్టోబర్ శుక్రవారం 2013.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఉదయం వేళ 4 గంటలకు మస్జిద్ మస్రూర్‌కు వచ్చి ఫజర్ నమాజ్‌ను చదివించారు. నమాజ్ చదివించిన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళిపోయారు.

మస్జిద్ మస్రూర్ బర్జ్‌బన్ శుభప్రదమైన ప్రారంభోత్సవం:–

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఉదయం వేళ కార్యాలయ పనులను పూర్తి చేయు పనిలో నిమగ్నమై ఉన్నారు.

ఈరోజు శుక్రవారం. ఈ రోజు బర్జ్‌బాన్ భూభాగంలో ఒక ప్రత్యేకతను సంతరించుకోబోవు చున్నది. ఒక చారిత్రాత్మక రోజుగా కీర్తిని గడించ నున్నది. బర్జ్‌బాన్ జమాఅత్ యొక్క మొట్టమొదటి మస్జిద్ మరియు ఆస్ట్రేలియా భూభాగంలో నిర్మించబడిన రెండవ మస్జిద్ అయినా మస్జిద్ మస్రూర్ ప్రారంభోత్సవం జరుగనున్నది. అదే విధముగా బర్జ్‌బన్ రాష్ట్రానికి చెందిన కోయినజ్ లాండ్ నుండి మొదటి సారిగా ఎం.టి.ఏ ద్వారా ఖలీఫతుల్ మసీహ్ గారి జుమా ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం కాబోవుచున్నది. ఇంతకు ముందు బర్జ్‌బన్ నుండి ఎన్నడు కూడ ఎం.టి.ఏ ద్వారా ప్రత్యక ప్రసారాలు ప్రసారం చేయబడలేదు.

మధ్యాహ్నం ఒంటిగంటకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసం నుండి బయటికి వచ్చి మస్జిద్ గోడకు బయటి వైపు ఉన్నటు వంటి శిలాఫలకపు పరదాను తొలగించి దుఆ చేయించారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్‌లోకి ప్రవేశించి జుమా ప్రసంగాన్ని ఇచ్చారు.

జుమా ప్రసంగం.

తషహుద్, తహ్వూజ్, తస్మియా ఫాతిహా ఆధ్యాయముల పఠనాంతరం హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఆరాఫ్ అధ్యాయపు 30–32వ సూక్తి వరకు పఠించి, అనువాదంను చదివి వినిపించారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా తెలిపారు.

అల్లాహ్ తాలా తన దయానుగ్రహాలతో బర్జ్‌బన్ అహ్మదీయులకు లేదా ఆస్ట్రేలియా అహ్మదీయులకు ఇక్కడి నగరంలో మస్జిద్‌ను నిర్మించుకునే భాగ్యమును కల్పించాడు. కావున అల్లాహ్ తాలా అనుగ్రహించిన ఈ ఉపకారానికి ఎన్ని కృతజ్ఞతలు తెల్పుకున్నా కూడ చాలా తక్కువే అవుతాయి. బహుశా 15 సంవత్సరాలకు పూర్వం మీరు ఇక్కడ మస్జిద్ కొరకు భూమిని కొనుగోలు చేశారు. ఈ భూమిపై మిషన్ హౌజ్ మరియు నమాజ్ చేసుకోవడానికి ఒక ప్రాంగణమును నిర్మించుకున్నారు. 2006 వ సంవత్సరంలో నేను ఇక్కడి పర్యటనకు వచ్చినప్పుడు ఈ ప్రాంతంలో ఈ భవనాలు ఉన్నాకూడ నేడు మస్జిద్ ఉండడం వలన వచ్చినటు వంటి కళ ఆనాడు నాకు కనిపించలేదు. ప్రపంచంలో మరెక్కడ కనిపించని విధముగా జమాఅత్‌తో మరియు ఖిలాఫత్‌తో జమాఅత్ సభ్యులను మమేకం చేయడం నిజానికి అల్లాహ్ తాలా జమాఅత్ సభ్యులపై చేసిన గొప్ప ఉపకారం. వాస్తవానికి ఈ బోధనలను, ఈ బైఅత్ వాగ్దానాలను అనుసరించాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ జమాఅత్ సభ్యులకు చేసిన ఉపదేశాల ప్రతిఫలము. ఈ ప్రేమాభిమానాలు, ఐక్యత, విధేయతలతో కూడిన అనుబంధాన్ని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ బైఅత్ నిబంధనలలో ప్రస్తావించారు. ఈ ప్రేమాభిమానాలు, ఐక్యత, విధేయతల అనుబంధాలు వారి (అ) తరువాత వారు ప్రారంభించిన ఖిలాఫత్ వ్యవస్థతో కూడ కొనసాగుచున్నాయి. మస్జిద్ మనకు చాలా అవసరం. జమాఅత్ సభ్యుల సంఖ్యా పెరిగిన కొద్దీ ఇన్షా అల్లాహ్ మస్జిద్‌లను కూడ నిర్మించుకుంటూ పోతాము. నిర్మిస్తున్నాము కూడ. కాని ఇక్కడ నేను ఖిలాఫత్‌ను గూర్చి ప్రస్తావించడానికి గల కారణం, వర్తమాన ఖలీఫా పిలుపును స్వాగతించడం ద్వారా కూడ ప్రపంచంలో మస్జిద్‌లు నిర్మించబడుచున్నాయి. సాధారణముగా ప్రపంచ జమాఅత్ సభ్యులందరికి మస్జిద్‌లను నిర్మించు కార్యక్రమము వైపు శ్రద్దను కల్పించు చున్నాను. ఎందుకనగా ఇవే ప్రచారానికి మార్గాలను తెరుస్తాయి. వాస్తవాన్ని చూసినచో ఇవి నిజాలుగా తెలుచున్నాయి. నేను ముందుగా తెల్పినట్లుగా 2006లో నేను ఇక్కడి పర్యటనకు వచ్చినప్పుడు నమాజ్ చదవడానికి నమాజ్ సెంటర్‌ను నిర్మించారు కాని, ఇక్కడ మస్జిద్ రూపంలో ఒక మస్జిద్‌ను నిర్మించుకోవాలి అని సూచించాను. అందుకు జమాఅత్ సభ్యులు ముందుకు వచ్చారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేడు ఇక్కడ మస్జిద్‌ను నిర్మించు కోవడం జరిగింది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు: మస్జిద్ నిర్మాణ విషయంలో మీరు అనేక సమస్యలను అధిగమిస్తూ వచ్చారు. ఎన్నో సమస్యలు ఎదురయ్యాయి. తద్వారా మస్జిద్‌ను నిర్మించాలంటే ఎటు వంటి సమస్యలు ఎదురైతాయి అనే విషయం ఇక్కడ జమాఅత్ సభ్యులకు బాగా అర్థమై ఉంటుంది. ఇక్కడ నమాజ్ సెంటర్ ఉన్నది. ప్రజలు ఇక్కడికి వచ్చి నమాజ్‌లు కూడ చేసుకునేవారు. ఇతర జమాఅత్ కార్యక్రమాలు కూడ చాలా ఉత్సాహవంతంగా కొనసాగుచుండేవి. కాని ఎప్పుడైతే మస్జిద్‌ను నిర్మించాలని నిశ్చయించు కున్నారో , ప్లానింగ్ కోసం అనుమతి తీసుకోవడానికి ప్రయత్నించారో అప్పటి నుండి ఇరుగు పొరుగు వారి నుండి వ్యతిరేకతను ఎదుర్కొవలసి వచ్చింది. చివరికి అల్లాహ్ తాలా అనుగ్రహించాడు. నాకు అందిన నివేధిక ప్రకారం సుమారు 8 నుండి 9 నెలలు నిరంతరం ప్రయత్నించిన తరువాత ఇక్కడి కౌన్సిలర్ నుండి అనుమతి లభించినది. అలా మొత్తానికి ఆస్ట్రేలియాకు చెందిన ఈ కోయినజ్ ల్యాండ్ రాష్ట్రంలో జమాఅత్ అహ్మదియ్య ఎంతో వైభవముగా మొట్ట మొదటి మస్జిద్‌ను నిర్మించుకొను భాగ్యమును పొందుతూ డిసంబర్ 2012 తరువాత నిర్మాణ పనులను ప్రారంభించినది. నేడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఒక అందమైన మస్జిద్ మీ ముందు ఉన్నది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు. నా ముందుకు వచ్చిన నివేధికల ప్రకారం ఈ మస్జిద్ నిర్మాణం మరియు గతంలో నిర్మించిన భవనాల మార్పులు చేర్పుల కోసం మీరు 45లక్షల డాలర్‌లను ఖర్చు చేశారు. జమాఅత్ సభ్యులు కూడ విశాల హృదయంతో త్యాగాలు చేశారు. ఒక మిత్రుడు ఒక లక్ష 25 వేల డాలర్‌లను ఇచ్చినట్లుగా, మరొక మిత్రులు ఒక లక్ష డాలర్‌లను ఇచ్చినట్లుగా నాకు తెలిసింది. ప్రతి ఒక్కరు తమ స్థోమతకు అనుగుణముగా త్యాగాలు చేశారు. ఒక విధముగా చెప్పదలచినచో తమ స్థోమతను మించి కూడ త్యాగాలు చేశారు. అహ్మదియ్య మహిళలు తమ సాంప్రదాయంను కొనసాగిస్తూనే వస్తున్నారు. కావున ఇక్కడి అహ్మదియ్య మహిళలు కూడ ఈ మస్జిద్ కోసం తమ ఆభరణాలను అర్పించారు. ఈ త్యాగాలు చేయువారందరికి అల్లాహ్ తాలా ఎన్నో రెట్టు హెచ్చించి అనుగ్రహించుగాకా!. వారి సిరి సంపదలలో, సంతానంలో శుభములను సంవృద్ధిని కల్గించుగాకా!. కాని ఎల్లప్పుడు మనం గుర్తుంచుకోవలసిన విషయమే మనగా, ఈ త్యాగ స్ఫూర్తి, ఈ అభిమానం, ఈ స్వచ్ఛమైన ఆత్మాభిమానం, ఈ విధేయతతో కూడిన ఆదర్శాలు అహ్మదీయులలో కేవలం కొంత సమయానికే పరిమితమై ఉండకూడదు. నిరంతరం కొనసాగించునట్టి ఆదర్శము, ఉత్సాహం ఉండాలి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు: నేను ముందుగా పఠించిన సూక్తులు ఆరాఫ్ ఆధ్యాయపు 30, 31, 32లకు చెందినవి. అవి మస్జిద్‌ను గూర్చి తెల్పునవి. ఆయా సూక్తులలో అల్లాహ్ తాలా విశ్వాసుల పట్ల కొన్ని నమ్మకాలను వ్యక్తపరిచాడు. ఒక విధముగా చెప్పదలచినచో ఇవి ఒక విశ్వాసికి ఉపదేశాలని కూడ చెప్పవచ్చును. కావున మస్జిద్‌తో అనుసంధానించబడే వారు, నిజమైన ప్రార్ధనలు చేయువారు, ఈ విషయాలను ఎల్లప్పుడు దృష్టియందుంచుకోవాలి. అప్పుడే అల్లాహ్ చల్లని చూపు వారిపై పడుతుంది. (2వ పేజిలో )

**126 వ ఖాదియాన్ వార్షిక బహిరంగ సభ దివి: 24, 25, 26, డిసెంబర్ 2021 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలలో నిర్వహించబడును.**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz